VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 • • • Regd No. H 203

విశాలాంధ్ర

సం 1933

సంపుటి 14 సంచిక 341] విజయవాడ • 26-2-1965 శుక్రవారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15.50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2:65	2 90

కంబి, ధర్మవరం, కాశ్మీర్
బెంగుళూర్, బెనారస్
పట్టుచీరలకు
పేరు పొందిన
మెహర్ క్లాత్ షాప్
గవర్నరు పేట — విజయవాడ-2
ఫోను 1134 — పో. మాజేటి రామమోహనరావు & కం.

అధికారభాషాచట్టాన్ని సవరించే సమస్య

పరిశీలనలో ఉన్నదని లోక్‌సభలో ప్రధాని శాస్త్రి ప్రకటన

ప్రాంతీయ భాషల్లో సర్వీస్ కమిషన్ పరీక్షలు
జరిపే విషయంపై కూడా సమాలోచనలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25

హిందీ అధికార భాషగా వుంటుంది. ఇంగ్లీషు సహ భాషగా కొనసాగుతుంది ఈ విధానంలో ఎట్టిమార్పు వుండబోదు అని ప్రధాని శ్రీ లాల్‌బహద్దూర్‌శాస్త్రి నేడు లోక్‌సభలోచెప్పారు అధికారభాషాచట్టాన్ని సవరించే సమస్య పరిశీలన లో ఉందన్నారు.

ఈ విషయమై హిందీ భాషేతర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపడానికై తీసుకొనే చర్యలవల్ల ఆదరణలో ఉత్పన్నమయ్యే అనేక సమస్యలను అధికార భాషా చట్టాన్ని సవరించడం మొదలగు విషయాలను పరిశీలన చేయడం అవసర మన్నారు.

ఇదే సరైన విధానం. మన యీ మౌలిక విధానం ఆధారంగానే సమస్యను పరిష్కరించడం సాధ్యపడుతుంది అని ఆయన చెప్పాడు.

ఈ నిర్ణయంవల్ల ఆదరణరీత్యా ఉత్పన్నమయ్యే కొన్ని సమస్యలను మాత్రమే పరిష్కరించుకోవలసి వుంది. ఆ సమస్యలను అధ్యయనం చేసేవని ప్రారంభించాలని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది. అని ఆయన అన్నాడు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టే విషయం, వివిధ రాష్ట్రాల మధ్య ఉద్యోగులను మార్చే విషయం వచ్చిన ప్రతిపాదనలను వారు చర్చించారు. ఈ రెండు సమస్యలపై నిర్ణయాలు తీసుకొనేముందు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయంతో అవసరమైన సమగ్ర అధ్యయనం చేయడం అవసరమని సమావేశం నిర్ణయించిందని ఆయన చెప్పాడు.

త్రిభాషా సూత్రం

శ్రీ శాస్త్రి మాంకా యిలా చెప్పారు

ముఖ్యమంత్రులు త్రిభాషా సూత్రం అమలు జరుగుతున్న తీరును సమీక్షించారు. అన్ని

(మిగతా 5 వ పేజీలో)

దక్షిణ వియత్నాంకు
ద. కొరియా సేనలు

సైగాన్, ఫిబ్రవరి 24

దక్షిణ కొరియన్ సైన్యాలు 2వేల మందిని దక్షిణ వియత్నాంకు తీసుకు వస్తున్న మూడు నౌకలు సైగాన్ సమీపానికి వచ్చాయనీ, రేపు రేవుచేరుతాయనీ ప్రకటించబడింది.

మావో ఫోటో పెట్టడం
"అనాలోచిత చర్య"
అదే అన్నికష్టాలకూ
మూలమని శ్రీ ఇ.ఎం.ఎస్.

అలెప్పీ, ఫిబ్రవరి 24

కేరళలో పోటీ కమ్యూనిస్టులు జరిపిన సభలో తమలో కొందరు అనాలోచితంగా మావోచిత్రపటాన్ని పెట్టారనీ, పోటీకమ్యూనిస్టుల కష్టాలన్నింటికీ మూలం అదేనని నేడు కేరళ పోటీ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఇక్కడ

యుద్ధాన్ని ముగించడానికి సైగాన్
ప్రభుత్వం ఆతురత

అంతర్జాతీయ సభకు సమ్మతించవలసిందిగా
అమెరికాపై బ్రిటన్, ఫ్రాన్స్‌ల ఒత్తిడి

సైగాన్, ఫిబ్రవరి 25

"దక్షిణ వియత్నామ్ ప్రజలు అవర్ణనీయమైన బాధలు అనుభవిస్తున్నారు ప్రస్తుత యుద్ధాన్ని గౌరవ ప్రదంగా ముగించాలని మేము కోరుతున్నాము" అని దక్షిణ వియత్నామ్ ప్రధాని డాక్టర్ ఫామ్ హూ క్వాట్ నేడిక్కడ ప్రకటించారు

దక్షిణ సైనిక బలాల మాజీ అధికారి జనరల్‌ఖాన్ తన బాధ్యతలను నేడు కొత్త సర్వసేనాని మేజర్ జనరల్‌ట్రాన్‌వాన్‌మిన్‌కు అప్పగించాడు.

కమ్యూనిస్టులను ఎదుర్కొనడంలో సైన్యం ఐక్యంగా నిలబడాలని జనరల్‌ఖాన్ అనందర్భంలో మూడు ముక్కలతో తన ప్రసంగం ముగించాడు.

సైనిక బాధ్యతల అప్పగింత ఉత్సవ సందర్భంలో ప్రధాని డాక్టర్ క్వాట్ మాట్లాడుతూ తమ దేశప్రజలు అపరిమితమైన బాధలు అనుభవిస్తున్నారని ప్రస్తుత యుద్ధాన్ని గౌరవప్రదంగా ముగించాలని తాను కోరుతున్నానని ప్రకటించాడు.

అమెరికా వెనకడుగు

వియత్నామ్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి జరిగే అంతర్జాతీయ సభను అమెరికా వ్యతిరేకించబోదని నేడు వాషింగ్టన్‌లో అమెరికా ఉన్నతాధికారులు అంటున్నారు.

వియత్నామ్ గొడవలలో ఐక్యరాజ్యసమితి తల దూర్చబోదని వ్యక్తం చేస్తూ, బ్రిటన్

(మిగతా 2 వ పేజీలో)

రిజర్వు బ్యాంకు
ఉద్యోగుల సమ్మె

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ఢిల్లీ, కలకత్తా, హైదరాబాద్, బొంబాయి తదితర ముఖ్య నగరాలలోని రిజర్వుబ్యాంక్ ఉద్యోగులు నేటి ఉదయం తమ కోర్కెల సాధనకు గం 1½ ల సేపు పనినిలుపుదల సమ్మె జరిపారు.

కలకత్తా కార్యాలయంలో పనిచేసే 2 వేల మంది గుమస్తాలు, నర్సాన్లేట్, సూపర్‌వైజరీ సిబ్బంది అందరూ ఈ సమ్మెలో పాల్గొన్నారు.

అఖిలభారత రిజర్వు బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, అఖిలభారత రిజర్వుబ్యాంకు వర్కర్సు యూనియన్ ఏలుపునందుకొని దేశమంతటా రిజర్వుబ్యాంకు ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.

కలకత్తా బ్రాంచి రిజర్వుబ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేటి సాయంత్రం ఒక పత్రికాప్రకటన చేస్తూ తమ అసోసియేషన్‌ను గుర్తించడానికి మేనేజిమెంటు నిరాకరిస్తున్నందుకు, ఉన్నత ఉద్యోగులుగా వరసరి ఐయటి నుండి కొత్తవారిని నియమిస్తున్నందుకూ నిరసనగా ఈ సమ్మె జరిపామని అన్నారు.

ప్రధానమయిన వివాదాల పరిష్కారానికి మేనేజిమెంటు సుముఖత ప్రదర్శించడం లేదని వారి ప్రకటనలో విమర్శించారు.

హైదరాబాద్‌లో

దేశ వ్యాపిత నిరసన సమ్మెకు ఇచ్చిన పిలుపు నందుకుని హైదరాబాద్ రిజర్వుబ్యాంకు కార్యాలయ ఉద్యోగులు నేడు ఉదయం [illegible] ప్రదర్శనకు జరిపారు.

అంతకుముందు బ్యాంకు కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

ఉన్నతోద్యోగులుగా బయటివారిని నరసరి నియమించడంవల్ల, దాదాపు కాలంగా ఇదే బ్యాంకులో పనిచేస్తూ మంచి అనుభవం గడించిన ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు

(మిగతా 5 వ పేజీలో)

ధూమపానమునకు,
బహూకరించుటకు
మంచి ఆహ్లాదకరమైనవి
పనామా



పనామా
ఇవి చూడండి
పీల్చునంతకూ మంచివి
ప్రత్యేకతతో చేయువారు:
గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
Greens' Advtg.



విశాలాంధ్ర

ఆధారంలేని ఆత్మ సంతృప్తి

ప్రదేశ్ శాసనసభలో ఆర్థికమంత్రి చెన్నారెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వాన్ని అవహించిన ఆత్మసంతృప్తికి తార్కాణంగా ఉన్నాయి. రాష్ట్ర పరిస్థితులు ఇట్టి ఆత్మ సంతృప్తికి ఏమాత్రం ఆస్కారం కలిగించటం లేదు. ఐనా కళ్లు మూసుకుని పాలుతాగే పిల్లి ఇతరులెవ్వరూ తనను చూడటం లేదని ఆత్మవంచన చేసుకున్నట్లే, ప్రభుత్వం ఆత్మవంచన చేసుకుంటున్నది.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు ఆహారపరిస్థితిని అదుపులో పెట్టేందుకు తోడ్పడ్డాయి అని చెన్నారెడ్డిగారు సంతృప్తి పెలిబుచ్చారు.

వారీమాటలు పలుకుతున్న సమయంలోనే హైద్రాబాద్ నగరంలో, దుకాణాలలో బియ్యం దొరకక ప్రజలు పడిగాపులు గాస్తున్నారు. ఇందుకు బాధ్యత మాదికాదంటే మాది కాదని ప్రభుత్వమూ, వర్తకులూ వాదులాడుకుంటున్నారు. కొత్తపంట చేతికొచ్చిన ఆహార ధాన్యం ధరలు తగ్గలేదు. మిల్లర్ల చేతుల్లో ధాన్యం పోగువడుతున్నది ప్రభుత్వం రాష్ట్రావసరాలకు 2¾ లక్షల టన్నులను, పొరుగు రాష్ట్రాలు ఎగుమతికై 7½ లక్షల టన్నులను సేకరించ నిశ్చయించింది. అయితే, ఈ సేకరణ సరానికి రైతులనుండికాక, మిల్లర్ల ద్వారా జరుగుతున్నది. మిల్లర్లు ప్రభుత్వం లాలూచీపడి, కృత్రిమ ఆహార సంక్షోభాన్ని సృష్టించిన గత సంవత్సరపు విషాదగాథే ఈ ఏడూ పునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఐనా ప్రభుత్వం ఈ ప్రమాదాన్ని గుర్తించటంలేదు.

గత సంవత్సరం వరదల ఫలితంగా రాష్ట్రంలో విపరీతమైన నష్టం కలిగింది. మాచర్ల పట్టణం సగభాగం ధ్వంసమైంది. నాగార్జునసాగర్ వద్ద ఉత్తర దక్షిణ ప్రాంతాలను కలిపే కోడ్డు బ్రిడ్జికొట్టుకుపోయింది. ప్రాజెక్టు పనికి తీవ్ర విఘాతకలిగింది. బ్రిడ్జిలు నిర్మించటంలో ప్రభుత్వమూ, ఇంజనీర్లు ప్రదర్శిస్తున్న దోరణితోనే నిర్లక్ష్యానికి ఈ ప్రమాదం ప్రత్యక్ష నిదర్శనం. ఐనా ఈ ప్రస్తావనే ఆర్థిక మంత్రి ప్రసంగంలో లేదు. కూలిపోయిన బ్రిడ్జి సానంలో, రైలురోడ్డు బ్రిడ్జిని నిర్మించాలనికోర్కె సర్వవ్యాపితంగా ఉంది. కాని ప్రభుత్వం ఈ విషయం పట్టించుకోవటంలేదు. ప్రస్తుతం ఒక మట్టి బ్రిడ్జి ఏర్పాటైంది. తిరిగి వర్షాలొస్తే ఇదీ కొట్టుకు పోవచ్చు.

నాగార్జున ప్రాజెక్టును కేంద్ర ప్రాజెక్టుగా స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఆందోళన చేస్తున్నది. కాని ఇంతవరకూ కృతకృత్యురాలు కాలేదు. కనీసం తాను ఇచ్చిన అప్పులపై వడ్డీ వసూలును వాయిదా వేయవలసిందనే కోర్కెను సైతం కేంద్రం ఆమోదించలేదు.

ఈ ప్రాజెక్టు నిర్వహణకు ఇన్ని విఘాతాలు ఎదురౌతుండగా 1966 జూన్‌నాటికి ప్రాజెక్టుక్రింద 5 లక్షల 80 వేల ఎకరాలు సాగులోకి రాగలదని మంత్రిగారు ప్రజలను ఊరించి ప్రయోజనం లేదు.

గోదావరిపై బ్యారేజినివెంటనేనిర్మించాలని లేకపోతే ధవళేశ్వరం ఆనకట్టకు ఏ క్షణంలోనైనా ప్రమాదం జరగవచ్చునని ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇది యావదాంధ్రకు సంబంధించిన అంశం. బ్యారేజి కాదుగదా, చివరకు రైలు బ్రిడ్జిని, రైలు రోడ్డు బ్రిడ్జిగా మార్చేందుకు సైతం కేంద్రం సుముఖంగా లేదు. సికింద్రాబాద్ కేంద్రంగా ఏర్పడే కొత్తరైల్వే మండలంలో వాల్తేరు, గుంతకల్లు డివిజన్లు చేరలేదు.

ఆంధ్ర ప్రజల ప్రయోజనాలను అడుగడుగునా కేంద్రం ఈవిధంగా తృణీకరిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వంలో చలనంలేదు. అంతా సవ్యంగా జరుగుతున్నదనే అలసత్వం ప్రవేశించింది.

రెవిన్యూఖాతాలో ఈఏడు 6 కోట్ల 70 లక్షలలోటు ఏర్పడుతుంది. ఈ లోటు తీర్చటానికిగా మద్య నిషేధం పన్నును, అమ్మకంపన్నును, యావదాంధ్రలోనూ, చెరుకు భూములపై శిస్తును ఆంధ్ర ప్రాంతంలోనూ పెంచనున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు.

ఈ ప్రతిపాదనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించి తీరుతారు. అవసరపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా 1963-64లో రాష్ట్రవ్యాపితంగా సత్యాగ్రహం జరిగిన విషయం ప్రభుత్వం మరచిపోరాదు. అదనపు పన్నుల విధింపు ద్వారా రైతాంగం యొక్క ప్రజలయొక్క సహన శక్తిని తిరిగి ప్రభుత్వం పరీక్షకు పెట్టదలచిందా?

పారిశ్రామికంగా ఆంధ్ర ఎంతో వెనుకబడిన విషయం అందరికీ తెలిసినదే. అయితే ఉక్కుఫ్యాక్టరీ ఆంధ్రకు వస్తుందనే విషయం ఇంకా తేలలేదు. కాగా మెరీన్ డీసెల్ ఫ్యాక్టరీ, రైల్వే సిగ్నలింగ్ కర్మాగారం పెలి కమ్యూనికేషన్ల కేబుల్ తయారీ ఫ్యాక్టరీ వంటి పరిశ్రమల స్థాపన విషయాన్ని కేంద్రంఆలోచిస్తున్నదనే, గాలికబుర్లు ఆర్థికమంత్రి చెప్పటంద్వారా తెలియవేశారు.

రాష్ట్రంలో నూలు మిల్లుల స్థాపనకు ప్రభుత్వం 18లైసెన్సులిచ్చింది. అందులో అయిదు మాత్రమే ఇప్పటికి ఏర్పడ్డాయి. చెరుకు ఫ్యాక్టరీల ఉత్పత్తి పెరిగిందని మంత్రి సంతృప్తి ప్రకటించారు. అయితే ఫ్యాక్టరీలో చెరుకు దిగుబడితగ్గుతున్నదని, పంచదార ధరను కేంద్రం తగినంతగా పెంచలేదని ఆర్థిక మంత్రి విచారం వెలిబుచ్చుతున్నారు.

చెరకు ఫ్యాక్టరీ యజమానుల కోర్కెలపట్ల ఇంత ఆప్యాయత వెలిబుచ్చుతున్న ప్రభుత్వం చెరకు పండించే రైతులకు న్యాయమైన ధరగిట్టుబాటు కావడం లేదనే విషయం ప్రస్తావించనేలేదు. పైపెచ్చు ఆంధ్రప్రాంతంలోని చెరకు భూములపై శిస్తును ప్రభుత్వం పెంచనున్నది.

చెరకు రైతుల ప్రయోజనాలు గాని, పంచదార వాడకందార్ల ప్రయోజనాలుగాని రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రంకొట్టలేదు. చెరకు ఫ్యాక్టరీలయజమానుల ప్రయోజనాల రక్షణేతనకర్తవ్యంగారాష్ట్ర ప్రభుత్వం కావిస్తున్నది. ఈ చెరకు ఫ్యాక్టరీలు ఎక్కువ భాగం భూస్వాముల చేతులలో ఉన్న విషయం మరచిపోరాదు. ప్రదేశ్ ప్రభుత్వం యొక్క భూస్వామ్యపర పక్షపాతం ఈ ఒక్క ఉదంతంలోనే వికృతరూపంలో వ్యక్తి మౌతున్నది.

నిజామాబాద్‌లో 1966జూన్‌నాటికి ఒక వైద్య కళాశాలను ఏర్పరుస్తున్నామని, హైద్రాబాద్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యా పరిశోధనకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు మంత్రి వెల్లడించారు. నాగార్జునసాగర్ వద్ద ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. తెలుగును అధికారభాషగా చేసే బిల్లును ఈ సంవత్సరాంతానికి ప్రభుత్వం ప్రవేశపెడుతుందనే అంశాన్ని ఆర్థికమంత్రి పునరుద్ఘాటించారు. ఆ మేరకు యీ చర్యలన్నీ హర్షణీయమే.

కాగా ఎంతో కాలంగా ఆలోచనలో ఉన్న విజయవాడ అస్పత్రి నిర్మాణంవిషయం ఏమైందని సహజంగానే అనుమానం కలుగుతుంది. సుమారు 90 ఎకరాల స్థల సేకరణ చేసి, ఇదుగో పనిప్రారంభిస్తున్నామని పదే పదే ప్రకటనలు కురిపించిన ఈ అస్పత్రి నిర్మాణం వెనుకబడ్డట్లేనా?

సమాజ వికాస కేంద్రాల పేరుతో జరిగే ఖర్చు పూర్తి దుబారా తప్ప మరొకటి కాదు. ఈ ఏటి బడ్జెటులో ఈ పద్దు క్రింద 6 కోట్ల 80 లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. ఈ మొత్తాన్ని రద్దుచేస్తే ఈ ఏడు బడ్జెటు లోటురాదు. కొత్త పన్నుల అవసరమూ ఉండదు. కాని ఆదూరదృష్టి ప్రభుత్వానికిలేదు.

యస్. జి. పి. ఎల్ కరువుభత్యాన్ని 1964 ఏప్రిల్‌లో ఒకసారి, అక్టోబరులో మరొకసారి ప్రభుత్వం పెంచింది. యస్. జి. పి. ఎల్ వేతనాల విషయమై సూచనలు చేసేందుకు ఒక హైకోర్టు జడ్జి అధ్వర్యాన ఏక సభ్య కమిషనును నియమించింది. మంచిదే. కాని ఇంతతోనే, తక్కువ వేతనాలు పొందే ప్రభుత్వోద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమైనట్లు ప్రభుత్వం భావిస్తే అది పూర్తి పొరపాటు అవుతుంది. ఉపాధ్యాయుల వేతనాల పెంపుదల ప్రస్తావన ఏదీ బడ్జెట్‌లో లేకపోవటం గమనార్హం.

గత నాలుగేండ్ల అనుభవమూ ఈ ఏటి బడ్జెటు ప్రతిపాదనలు కలిపి పరిశీలించినపుడు ప్రభుత్వానికి, రాష్ట్రపౌరక్రామికాభివృద్ధికి పట్టుదలగాకృషిచేసే నిర్దిష్టమైన ఆలోచనలేవైనా ఉంటే కేసులు పెట్టి నిర్బంధించాలేగాని, దేశరక్షణపట్టం ప్రయోగించి అరెస్టులు చేయటం, ప్రజాతంత్ర హక్కులను కాలరాయటమేనని నాటినుండి నేటివరకూ ప్రతి సందర్భంలోనూ కమ్యూనిస్టు పార్టీ స్పష్టంచేస్తూనే ఉంది.

సిద్ధాంత, రాజకీయ విభేదాలెన్ని ఉన్నా, పోటీపార్టీ కూడా ప్రజాతంత్ర ప్రతిపక్షాలకు చెందిన పార్టీ యేనన్న అవగాహనతోనే కమ్యూనిస్టు పార్టీ వ్యవహరిస్తున్నది. ఇక ముందు వ్యవహరిస్తుంది.

అరెస్టులను ఖండిస్తూ పోటీపార్టీ కార్యదర్శి పంపిన తీర్మానాలను సైతం అనేకం 'ఎగ్జామినర్' ప్రకటించింది. కాని ఈ వాస్తవాన్ని అంగీకరించే విశాలదాతనం పోటీపార్టీ వారికి లేదు. తమ నాయకుల అరెస్టుల సుఖంకోరుతూ ప్రకటనలు చేసిన అనేకుల పేర్లు ఉల్లేఖించి కూడా కమ్యూనిస్టుపార్టీ నేడును వారు ఉద్దేశపూర్వకంగా వదిలివేశారు.

సరే, దానికేమి ఎవరి అల్పత్వానికి ఎవరు కర్తలుగనగ.

కేరళఎన్నికలలో, కాంగ్రెసుపార్టీని ఓడించే లక్ష్యం కంటే కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఓడించటమేపరమాశయంగావారు తమఎన్నికల ఎత్తుగడలను రూపొందించుకున్నారు.

బహుశా అందు కనుగుణంగానే కావచ్చు ఆంధ్రలో పైతం పోటీపార్టీ సత్రిక జనశక్తి తమ పార్టీనాయకుల అరెస్టులకు కమ్యూనిస్టు పార్టీయే కారణమైనట్లు విచ్చలవిడిగా ప్రచారం ప్రారంభించింది. "కాంగ్రెసు ప్రభుత్వం ప్రాణమిత్రులూ, రివిజనిస్టు మిత్రులు సౌవిసిబద్దు" అని ఒక వ్యాసాన్ని, 'దండోపాయం సందర్భమైతే, భేదోపాయం దాంగేరి వంతు" అని మరొక వ్యాసాన్ని ఫిబ్రవరి 13, 17 సంచికలలో ప్రచురించారు.

నిర్బంధవిధానానికి గురైన పార్టీకి ప్రభుత్వంపై ఆగ్రహం ఉండడం సహజ అందులో కొంతభాగం, ఇటీవలివరకు తమకు సహచరులుగా ఉండి, తమలాగా నిర్బంధ నిరోధనానికి గురికాకుండా ఉన్నవారిపై ప్రచారం చేయటం కూడా స్వీయహననికర ధోరణి పరిణామంగా ఏర్పడే అవకాశగా ఎందవచ్చు. అట్టికోపతాపాలకు కొంత సరిహద్దు ఏర్పడుతుందనే, పైవ్యాసాలకు ఎట్టి సమాధానం వెంటనే వెలువరించలేదు. కాని ఒకటికి రెండు నాళ్లు ఒకే రకమైన అభాండాలను వీరు పునర్నిర్మాణ చేయటంచూస్తే, ఇదొక రాజకీయ ఎత్తుగడగానే వీరు స్వీకరించారనిపిస్తున్నది. కనుకపై అభాండాలలో కొత్తవిషయం ఏమీలేకపోయినా సమాధానం అవసర మౌతున్నది.

అరెస్టుల నొకవైపున ఖండిస్తూనే, పోటీపార్టీకి మాకు రాజకీయ సిద్ధాంత విభేదాలున్నాయని ఎందుకు ప్రస్తావించాలి అని వీరిప్రశ్న. చైనా అనుకూలురంటూ తమపై 1962 నవంబరు నుండీ కమ్యూనిస్టుపార్టీ ప్రచారం చేసిందనీ, ప్రభుత్వం తమను అరెస్టు చేయటానికిఅదే ప్రధాన కారణమనీ వీరంటున్నారు.

1962 నవంబరులో చైనా దురాక్రమణను ఖండిస్తూ కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి చేసిన తీర్మానం, అతీర్మానం వెనుక పార్టీ యావత్తు సమిష్టిగా దేశరక్షణకు నడుం కట్టడం మొదలైన రాజకీయ కార్యక్రమాలన్నీ, తమను చైనా అనుకూలురని ప్రభుత్వానికి నిదానించేందుకే జరిగినట్లు వీరి భావన.

ఈఆలోచనను వారు మరికొంత సాగదీస్తే అస లీదుర్ఘటనల కంతా కారణమైన చైనా దురాక్రమణను, అదురాక్రమణకుకారణమైన చైనాపార్టీపొరపాటు రాజకీయ అవగాహననే విమర్శించవచ్చు గదా! ఏమో బహుశా పోటీపార్టీలో కొందరు పైకి కాక పోయినా లోలోపల అలా అనుకునే వారు దుండక పోరుగదా.

ఇంకో విధంగా చెప్పాలంటే, 1962 నవంబరు తర్వాత దేశంలో జరిగిన రాజకీయ పరిణామాలు, తమను మొత్తం జాతీయ ప్రజా ఉద్యమం నుండి వేరు చేశాయని వారు అంగీకరిస్తున్నారన్నమాట. కాక పోతే చైనా దురాక్రమణ నాటి నుండి ఈనాటి వరకు రెండే ఢక్కు పైగాకమ్యూనిస్టుపార్టీ అవలంబించిన రాజకీయ విధానాలపై వీరి కింత దుగ్ధ ఎందుకు?

1962 నవంబరు

1962 నవంబరు జాతీయ సమితి తీర్మానం కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖి చవలసిన తీర్మానం.

జాతీయతను, అంతర్జాతీయతను సమన్వయంగా ఎలా మేళవించాలనే సమస్య 1962లో ఒకసారి భారత కమ్యూనిస్టుపార్టీని ఎదుర్కొన్నది. అనాడు కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ దృక్పథాని యాంత్రికంగా అమలుజరిపి, జాతీయోద్యమం నుండి ఆ మేరకు వేరుపడ్డది. ఈ అవగాహన పోటీపార్టీనాయకులు సైతం కొందరు పైకి అంగీకరించేది.

తిరిగి 1962 నవంబరులో అంతకంటే క్లిష్టమైన కమ్యూనిస్టుపార్టీని ఎదుర్కొన్నది.

సోవియట్ దేశమైన చైనా, తటస్థదేశమైన భారతదేశంతో తనకేర్పడిన సరిహద్దు వివాదాన్ని బలప్రయోగం ద్వారా పరిష్కరించుకోవాలని ప్రయత్నించింది. అదే దుర్లక్షణకు మూలం.

చైనా నాయకుల విపరీతపూరిత అంతర్జాతీయ అవగాహన ఇందుకు మౌలికకారణం.

ఆ క్లిష్ట స్థితిలో, భారత కమ్యూనిస్టుపార్టీ చైనా దురాక్రమణను నిర్ద్వంద్వంగా ఖండించింది.

మార్క్సిస్టు మూల సూత్రాలను, కమ్యూనిస్టు అంతర్జాతీయతను జాతీయ కర్తవ్యాలతో మేళవించి, దృఢచిత్తంతో ఆ నిర్ణయాన్ని చేసింది.

మొదట్లో ఈ తీర్మానార్థగానాన్ని పూర్తిగా చేసుకోని సోదర పార్టీలు సైతం క్రమంగా ఈ వైఖరి సరైనదనే గుర్తించాయి. బొంబాయిలో జరిగిన సప్తమ కమ్యూనిస్టు పార్టీ మహాసభకు 28 దేశాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీలనుండి ప్రతినిధివర్గాలు హాజరు కావటం ఇందుకొక ప్రత్యక్ష తార్కాణం.

జాతి ప్రయోజనాలను రక్షిస్తూనే, చైనాదాడి పరిణామం దేశంలో అభివృద్ధినిరోధక శక్తులుపెచ్చు పెరగకుండాఎలావిరోధి దగలమా అనేసమస్య కమ్యూనిస్టుపార్టీని అనాదెమర్కొన్నది.

చైనా దాడి వెనుకకు గు వేసిన వెంటనే, 1963 జూన్‌నుండి 1964 ఏప్రిల్ వరకూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకగా మహానిజ్ఞానయాత్ర, దేశవ్యాపిక సత్యాగ్రహాలు, బంద్, కార్యక్రమాలు కమ్యూనిస్టు పార్టీ జయప్రదంగా నిర్వహించింది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రజానీకాన్ని సమీకరించే కర్తవ్యాన్ని తన శక్తి మేరకు నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమాలను మితవాదకార్యక్రమాలని ఒకవైపున విమర్శిస్తూనే, విధిలేక దాని సందర్భాలలో పోటీపార్టీ వాదుకూడా అందులో పాల్గొన్నారు.

గత రెండేండ్లుగా కమ్యూనిస్టుపార్టీ అవలంబిస్తున్న ఈ విధానాల పరిణామం కాము రాజకీయంగా ఒంటరితనానికి పాల్పడ్డామని పోటీపార్టీవాడు ఎంతగా ఉద్రోషం వెలబుచ్చినా విస్మరించాలనం, కాకలసింది ఉద్రోషం కాదు. రాజకీయ గుర్తింపు. కాని అదే పోటీపార్టీ వాయకులలో మృగ్యం.

ప్రజాతంత్ర శక్తులకు వెన్నుపోటు

నికానికి పోటీపార్టీవారు కమ్యూనిస్టు ఉద్యమాన్ని దీర్చి వేరే పార్టీని పెట్టడంద్వారా దేశంలోని ప్రజాతంత్ర ఉద్యమాలకు వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల ఒప్పందాలద్వారా ముస్లింలీగ్, డి యం కె, వంటి అభివృద్ధినిరోధక పార్టీలను బలపరిచేందుకు తోడ్పడుతున్నారు.

ఇప్పటికైనా మీదుమీదొరపాటుఅవగాహనను వదలుకోండి అని కమ్యూనిస్టుపార్టీ నాయకులు పత్రికలు చెప్పే హితవచనాలు వారికి చేదు మాత్రలుగా ఉంటున్నాయి. తమ అనుచర వరంలోరాజకీయమైన పునరాలోచన ప్రారంభమౌతుందేమోనే భయంతోనూ, అట్టి ఆలోచనను నిరోధించాలనే ఉద్దేశంతోనూ కమ్యూనిస్టుపార్టీపైన, కమ్యూనిస్టు నాయకులపైన వీరమైన విందారోపణలు చేస్తున్నారు.

ఏసుక్రీస్తును పిలాతు వేసిన పాంటియస్ పైలేటుతో కమ్యూనిస్టు నాయకులను పోల్చటం కాని తదితర నిందారోపణలుగాని ఇందుకే ఉద్దేశించబడ్డాయి.

వారిలోగా దూషణలు కురిపించినా కమ్యూనిస్టు పార్టీ వైఖరి ఈ విషయంలో సుస్పష్టం.

దేశరక్షణ దట్టంక్రింద పోటీపార్టీ నాయకులను ప్రభుత్వం అరెస్టు చేయటం పూర్తిగా అక్రమం. రాజకీయంగా వారికిగల అభిప్రాయాలదృష్ట్యా వారిని 'పెకింగ్ అనుకూల పార్టీ' అని రాజ్యసభలో మంత్రి పేర్కొనటం పైర్తంపూర్తిగా అభ్యంతరకరమని కమ్యూనిస్టు నాయకుడు టూపేడిగుస్తా, తదితర ప్రజాతంత్ర ప్రతిపక్షంవారు తీవ్రంగా వ్యతిరేకించారు.

కేరళలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఓడించటమే తమ లక్ష్యంగా పోటీపార్టీ వ్యవహరిస్తున్నది. ఐనా కాంగ్రెసు పార్టీని ఓడించాలనే లక్ష్యంతో పెక్కు స్థానాలలో కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థులను ఉపసంహరించుకొని పోటీపార్టీ అభ్యర్థులకు బలపరుస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ ఎత్తుగడల కన్నిటికి రాజకీయ దూరదృష్టి విశాల హృదయం కీలకం. పోటీపార్టీ ఎత్తుగడలకు రాజకీయకక్ష మూలం. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు.

ఇదే సమయంలో పోటీపార్టీ అవలంబించే రాజకీయ విధానాలు, ఎత్తుగడలు అనాటి కానాకు. మరింతగా ప్రజాతంత్ర శక్తులను బలహీనపరచటానికి తోడ్పడుతున్న వాస్తవాన్ని కమ్యూనిస్టుపార్టీ నిరంతరం చెబుతూనే ఉంటుంది. ముఖ్యంగా కేరళలో వారవలంబించే ఎత్తుగడలు కాంగ్రెసు పార్టీని ఓడించటానికి తోడ్పడకపోగా, మితవాద, మతవాద శక్తులు బలపడటానికే తోడ్పడుతున్న వాస్తవాన్ని ప్రజలకూ, పోటీపార్టీ అనుచర వర్గానికీ నచ్చులకూ వివరిచే అర్హత కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తూనే ఉంటుంది.

పోటీపార్టీ వారెంత దూషణ వర్షం కురిసినా, ఈ రాజకీయ కర్తవ్య నిర్వాహణనుండి కమ్యూనిస్టుపార్టీని పెడదారిని పట్టించలేదు.

ఆత్మ నిర్వంసకరమైన తమ నాయకుల విధానాలు ఎట్టి దుష్ఫలితాలను త్రోసితిస్తున్నామో నేడుగాకపోయినా, రేపైనా పోటీపార్టీ అనుచరవర్గం అధికాధికంగా గుర్తించక తప్పదు.

రాజకీయ దౌర్బల్యాన్ని దాచుకునేందుకు కమ్యూనిస్టుపార్టీపై దూషణ పరంపర

పోటీపార్టీ పత్రిక విమర్శలపై ఒక వ్యాఖ్య

జనవరి మొదట్లో దేశ వ్యాపితంగా ప్రభుత్వం పోటీపార్టీ నాయకులను ఒక్కుమ్మడిగా అరెస్టుచేసిన నిర్బంధవిధానాన్ని ఇతర ప్రజాతంత్ర పార్టీలతో పాటు కమ్యూనిస్టుపార్టీ కూడా నిశితంగా ఖండించింది.

ఖండిస్తూ కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి చేసిన తీర్మానం, ఆ తీర్మానం వెనుక పార్టీ యావత్తు సమిష్టిగా దేశరక్షణకు నడుం కట్టడం మొదలైన రాజకీయ కార్యక్రమాలన్నీ, తమను చైనా అనుకూలురని ప్రభుత్వానికి నిదానించేందుకే జరిగినట్లు వీరి భావన.

ఈఆలోచనను వారు మరికొంత సాగదీస్తే అస లీదుర్ఘటనల కంతా కారణమైన చైనా దురాక్రమణను, అదురాక్రమణకుకారణమైన చైనాపార్టీపొరపాటు రాజకీయ అవగాహననే విమర్శించవచ్చు గదా! ఏమో బహుశా పోటీపార్టీలో కొందరు పైకి కాక పోయినా లోలోపల అలా అనుకునే వారు దుండక పోరుగదా.

ఇంకో విధంగా చెప్పాలంటే, 1962 నవంబరు తర్వాత దేశంలో జరిగిన రాజకీయ పరిణామాలు, తమను మొత్తం జాతీయ ప్రజా ఉద్యమం నుండి వేరు చేశాయని వారు అంగీకరిస్తున్నారన్నమాట. కాక పోతే చైనా దురాక్రమణ నాటి నుండి ఈనాటి వరకు రెండే ఢక్కు పైగాకమ్యూనిస్టుపార్టీ అవలంబించిన రాజకీయ విధానాలపై వీరి కింత దుగ్ధ ఎందుకు?

1962 నవంబరు

1962 నవంబరు జాతీయ సమితి తీర్మానం కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖి చవలసిన తీర్మానం.

జాతీయతను, అంతర్జాతీయతను సమన్వయంగా ఎలా మేళవించాలనే సమస్య 1962లో ఒకసారి భారత కమ్యూనిస్టుపార్టీని ఎదుర్కొన్నది. అనాడు కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ దృక్పథాని యాంత్రికంగా అమలుజరిపి, జాతీయోద్యమం నుండి ఆ మేరకు వేరుపడ్డది. ఈ అవగాహన పోటీపార్టీనాయకులు సైతం కొందరు పైకి అంగీకరించేది.

తిరిగి 1962 నవంబరులో అంతకంటే క్లిష్టమైన కమ్యూనిస్టుపార్టీని ఎదుర్కొన్నది.

సోవియట్ దేశమైన చైనా, తటస్థదేశమైన భారతదేశంతో తనకేర్పడిన సరిహద్దు వివాదాన్ని బలప్రయోగం ద్వారా పరిష్కరించుకోవాలని ప్రయత్నించింది. అదే దుర్లక్షణకు మూలం.

చైనా నాయకుల విపరీతపూరిత అంతర్జాతీయ అవగాహన ఇందుకు మౌలికకారణం.

ఆ క్లిష్ట స్థితిలో, భారత కమ్యూనిస్టుపార్టీ చైనా దురాక్రమణను నిర్ద్వంద్వంగా ఖండించింది.

మార్క్సిస్టు మూల సూత్రాలను, కమ్యూనిస్టు అంతర్జాతీయతను జాతీయ కర్తవ్యాలతో మేళవించి, దృఢచిత్తంతో ఆ నిర్ణయాన్ని చేసింది.

మొదట్లో ఈ తీర్మానార్థగానాన్ని పూర్తిగా చేసుకోని సోదర పార్టీలు సైతం క్రమంగా ఈ వైఖరి సరైనదనే గుర్తించాయి. బొంబాయిలో జరిగిన సప్తమ కమ్యూనిస్టు పార్టీ మహాసభకు 28 దేశాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీలనుండి ప్రతినిధివర్గాలు హాజరు కావటం ఇందుకొక ప్రత్యక్ష తార్కాణం.

జాతి ప్రయోజనాలను రక్షిస్తూనే, చైనాదాడి పరిణామం దేశంలో అభివృద్ధినిరోధక శక్తులుపెచ్చు పెరగకుండాఎలావిరోధి దగలమా అనేసమస్య కమ్యూనిస్టుపార్టీని అనాదెమర్కొన్నది.

చైనా దాడి వెనుకకు గు వేసిన వెంటనే, 1963 జూన్‌నుండి 1964 ఏప్రిల్ వరకూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకగా మహానిజ్ఞానయాత్ర, దేశవ్యాపిక సత్యాగ్రహాలు, బంద్, కార్యక్రమాలు కమ్యూనిస్టు పార్టీ జయప్రదంగా నిర్వహించింది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రజానీకాన్ని సమీకరించే కర్తవ్యాన్ని తన శక్తి మేరకు నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమాలను మితవాదకార్యక్రమాలని ఒకవైపున విమర్శిస్తూనే, విధిలేక దాని సందర్భాలలో పోటీపార్టీ వాదుకూడా అందులో పాల్గొన్నారు.

గత రెండేండ్లుగా కమ్యూనిస్టుపార్టీ అవలంబిస్తున్న ఈ విధానాల పరిణామం తాము రాజకీయంగా ఒంటరితనానికి పాల్పడ్డామని పోటీపార్టీవాడు ఎంతగా ఉద్రోషం వెలబుచ్చినా విస్మరించాలనం, కాకలసింది ఉద్రోషం కాదు. రాజకీయ గుర్తింపు. కాని అదే పోటీపార్టీ వాయకులలో మృగ్యం.

ప్రజాతంత్ర శక్తులకు వెన్నుపోటు

నికానికి పోటీపార్టీవారు కమ్యూనిస్టు ఉద్యమాన్ని దీర్చి వేరే పార్టీని పెట్టడంద్వారా దేశంలోని ప్రజాతంత్ర ఉద్యమాలకు వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల ఒప్పందాలద్వారా ముస్లింలీగ్, డి యం కె, వంటి అభివృద్ధినిరోధక పార్టీలను బలపరిచేందుకు తోడ్పడుతున్నారు.

ఇప్పటికైనా మీదుమీదొరపాటుఅవగాహనను వదలుకోండి అని కమ్యూనిస్టుపార్టీ నాయకులు పత్రికలు చెప్పే హితవచనాలు వారికి చేదు మాత్రలుగా ఉంటున్నాయి. తమ అనుచర వరంలోరాజకీయమైన పునరాలోచన ప్రారంభమౌతుందేమోనే భయంతోనూ, అట్టి ఆలోచనను నిరోధించాలనే ఉద్దేశంతోనూ కమ్యూనిస్టుపార్టీపైన, కమ్యూనిస్టు నాయకులపైన వీరమైన విందారోపణలు చేస్తున్నారు.

ఏసుక్రీస్తును పిలాతు వేసిన పాంటియస్ పైలేటుతో కమ్యూనిస్టు నాయకులను పోల్చటం కాని తదితర నిందారోపణలుగాని ఇందుకే ఉద్దేశించబడ్డాయి.

వారిలోగా దూషణలు కురిపించినా కమ్యూనిస్టు పార్టీ వైఖరి ఈ విషయంలో సుస్పష్టం.

దేశరక్షణ దట్టంక్రింద పోటీపార్టీ నాయకులను ప్రభుత్వం అరెస్టు చేయటం పూర్తిగా అక్రమం. రాజకీయంగా వారికిగల అభిప్రాయాలదృష్ట్యా వారిని 'పెకింగ్ అనుకూల పార్టీ' అని రాజ్యసభలో మంత్రి పేర్కొనటం పైర్తంపూర్తిగా అభ్యంతరకరమని కమ్యూనిస్టు నాయకుడు టూపేడిగుస్తా, తదితర ప్రజాతంత్ర ప్రతిపక్షంవారు తీవ్రంగా వ్యతిరేకించారు.

కేరళలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఓడించటమే తమ లక్ష్యంగా పోటీపార్టీ వ్యవహరిస్తున్నది. ఐనా కాంగ్రెసు పార్టీని ఓడించాలనే లక్ష్యంతో పెక్కు స్థానాలలో కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థులను ఉపసంహరించుకొని పోటీపార్టీ అభ్యర్థులకు బలపరుస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ ఎత్తుగడల కన్నిటికి రాజకీయ దూరదృష్టి విశాల హృదయం కీలకం. పోటీపార్టీ ఎత్తుగడలకు రాజకీయకక్ష మూలం. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు.

ఇదే సమయంలో పోటీపార్టీ అవలంబించే రాజకీయ విధానాలు, ఎత్తుగడలు అనాటి కానాకు. మరింతగా ప్రజాతంత్ర శక్తులను బలహీనపరచటానికి తోడ్పడుతున్న వాస్తవాన్ని కమ్యూనిస్టుపార్టీ నిరంతరం చెబుతూనే ఉంటుంది. ముఖ్యంగా కేరళలో వారవలంబించే ఎత్తుగడలు కాంగ్రెసు పార్టీని ఓడించటానికి తోడ్పడకపోగా, మితవాద, మతవాద శక్తులు బలపడటానికే తోడ్పడుతున్న వాస్తవాన్ని ప్రజలకూ, పోటీపార్టీ అనుచర వర్గానికీ నచ్చులకూ వివరిచే అర్హత కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తూనే ఉంటుంది.

పోటీపార్టీ వారెంత దూషణ వర్షం కురిసినా, ఈ రాజకీయ కర్తవ్య నిర్వాహణనుండి కమ్యూనిస్టుపార్టీని పెడదారిని పట్టించలేదు.

ఆత్మ నిర్వంసకరమైన తమ నాయకుల విధానాలు ఎట్టి దుష్ఫలితాలను త్రోసితిస్తున్నామో నేడుగాకపో



తరుణ వయస్కులను ఆకర్షించిన శీర్షిక

గతవారం 'తరుణ జగతి'లో ప్రచురించిన 'పొడుపుకథ' పాఠకుల మనస్సులను బాగా ఆకర్షించినదనడానికి రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలనుంచి అనేక వందలమంది రాసిన సమాధాన లేఖలే సాక్షీభూతము.

పాఠకులు వెలిబుచ్చిన అభిప్రాయాల ననుసరించి 'పొడుపు కథ' శీర్షికను "మెదడుకు మేత" శీర్షికగా మార్చుతున్నాము.

'అగ్గిపుల్లల' చిక్కు సమస్యను పరిష్కరించడంలో పదేళ్ళ బాలబాలికలు మొదలు కొని నికి ప్రయత్నించిన వారిలో దాదా హైస్కూలు కాలేజీ విద్యార్థులు, యువజనులు, హైస్కూలు అధ్యాపకుల వరకు పాల్గొన్నారు. కొందరు అంకగణిత పద్ధతిని అనుసరించారు. కొద్దిమంది మాత్రమే బీజగణిత పద్ధతిని అవలంబించారు. సమాధానాలు పంపినవారిలో సోదరీమణుల సంఖ్యకూడా గణనీయంగానే వున్నది.

సరియైన సమాధానాలు పంపిన వారిపేర్లను జిల్లాల వారీగా క్రింద ప్రచురిస్తున్నాము. అంక, బీజ, గణిత పద్ధతులలో 'అగ్గిపుల్లల' చిక్కు సమస్యను పరిష్కరించే విధం కూడా ఈ క్రింద ప్రకటిస్తున్నాము.

మెదడుకు మేత

సరళ రేఖలతో వృత్తం గీయండి

సరళరేఖలతో వృత్తంగీయవచ్చు వృత్తం గీసే పద్ధతి మీరు చెప్పగలరా? ఏ పరికరాలతో పొమ్మను ఆతర్పి వంపండి.

వచ్చేవారం ఈ సమస్యకు పరిష్కారం పొమ్మతోనవో ప్రచురించుతాము. మరొక కొత్తసమస్యను మీ ముందుంచుతాం.

సమస్య ప్రతిపాదకులు: లీలావతి,

గమనిక: కొందరు సోదరీమణులు, సోదరులు "మేము కూడా పొడుపు కథ వేస్తాం" అంటూ ఉత్తరాలు రాశారు. మీ ఉత్సాహానికి జేజేలు. స్థలాభావంవల్ల మీ ప్రతిపాదనను ఆమోదింపగల స్థితిలో లేమని తెల్పడానికి విచారిస్తున్నాం

"తరుణ జగతి"
కేరాఫ్ 'ఆంధ్ర'
విజయవాడ-4

బీజగణిత పద్ధతి

గతవారం 'పొడుపు కథ'కు బీజగణిత పద్ధతిలో వచ్చిన సమాధానంలో శ్రీ వై. నాగయ్య గారు పంపిన సమాధానం ఉత్తమమైనదిగా భావించి ప్రచురిస్తున్నాము.

మొదట 1, 2, 3 వ రాసులలో భద్రపరగా ఉంచిన సంఖ్యలు a, b, c అనుకొందాము

తొలుత $a+b+c=48$

మొదటి మార్పు తర్వాత రాసులు

$(a-b)+2b+c=48$

రెండవ మార్పు తర్వాత

$(a-b)+(2b-c)+2c=48$

మూడవ మార్పు తర్వాత

$2(a-b)+(2b-c)+(2c-a-b)=48$

మూడవ మార్పుపరిశీలించగా రాసులు సమాన మూలలయినవి గమనిక:-

$$2(a-b)=(2b-c)=(2c-a-b)$$

$$=\frac{48}{3}=16$$

$(a-b)=8$

$(2c-8)=16 \quad \therefore c=12$

$(2b-12)=16 \quad \therefore b=14$

$(a-14)=8 \quad \therefore a=22.$

అంకె గణితపద్ధతి

అంకగణిత పద్ధతిలో పరిష్కరించి సమాధానం పంపిన వారిలో ఉత్తమమైనది ఇది. దీనిని శ్రీ కందర్ల కోటేశ్వరరావు పంపారు.

మొత్తం అగ్గిపుల్లలు=48 నలుబది ఎనిమిది.) చివరకు ఘూరు రాసులు సమానము, అంటే ఒక్కొక్క రాసికి=16,

మొదటిరాసి — రెండవరాసి — మూడవరాసి

పూర్వ క్రమం

$$(3)\begin{bmatrix}16 & 16 & 16\\ (16-8) & 16 & (16+8)\\ 8 & 16 & 24\end{bmatrix}$$

$$(2)\begin{bmatrix}8 & (16+12) & (24-12)\\ 8 & 28 & 12\end{bmatrix}$$

$$(1)\begin{bmatrix}(8+14) & (28-14) & 12\\ 22 & 14 & 12\end{bmatrix}$$

మొదటిరాసిలోని అగ్గిపుల్లలు- 22 (ఇరువది రెండు)

రెండవరాసిలోని అగ్గిపుల్లలు- 14 (పదునాలుగు)

మూడవరాసిలోని అగ్గిపుల్లలు- 12 (పండ్రెండు)

గతవారం పొడుపుకథకు సరైన సమాధానాలు పంపినవారు

తూర్పు గోదావరి

జి. విజయ భాస్కరరావు, జి. యస్. వెంకటరత్నం, శ్రీమతి జి. వి. రత్నం, జి. నాగేశ్వరరావు, ఆర్. సుబ్బలక్ష్మి, కె. సూర్యనారాయణ, పి. వెంకటరమణ, యన్. వెంకట్రాజు, డి. సత్యవతి, ఎ.వి.యమ్ మోహన్, ఆర్. సత్యనారాయణ, యస్. భీమశంకరరావు, కే. జ్వర్, జి. గంగాదేవి, ఎ. సావిత్రమ్మ, జె. రత్నావతి, జె. అన్నపూర్ణ, సయ్యద్ బాషా పి. గంగరాజు, యల్. వి. పాత్రుడు, కే. వెంకట్రావు, ఎ. సూర్యనారాయణ, యం. యూస్పీలక్ష్మి యన్. శ్రీరాములు, కె. బోనుదాబు యం. సత్యనారాయణమూర్తి, 'స్కాలర్ ఏయానియన్ జెర్డ్' మహమ్మదుగౌస్, పి. బాలకృష్ణ, టి. నరసింహారావు

కృష్ణా జిల్లా

యం. అప్పారావు ఏ కోటయ్య, జె. దివాకరరావు, జి. అన్నపూర్ణ, టి. నాగేశ్వరరావు, జె. ఉమామహేశ్వరరావు, వి హనుమంతరావు, వి. వి. రత్నం, టి. వి. దండ్రశేఖరరావు, టి. పి హెచ్ సుబ్బారావు, పి. నాగేశ్వరరావు, యస్. బుచ్చిరెడ్డి, జె జయరామ్ప్రసాద్, పి. మధులత, టి. నారాయణరావు, జి నాగేశ్వరరావు, ఎస్ ఆర్. జి కె శాస్త్రి, ఎస్. నరసింహారావు కె. వి. భాస్కరరావు, వి. అరుణ, జి వీరరామనరావు టి. వెంకటరమ్, పి.వెంకటేశ్వరరావు జి విశ్వేశ్వరరావు, ఎ. వెంకట్రావు వి సీతారామస్వామి డి. మల్లికార్జునరావు, కె. గోపాలకృష్ణమూర్తి కె. నరసింహారావు జి. జయరాజు. యం. కృష్ణకుమారి, పి హెచ్. వసంత, జి. గోపాల కృష్ణయ, పి. గోపాలకృష్ణ, వి. వనజాగర రావు, డి. యూస్పిలక్ష్మి ఆర్. అన్నపూర్ణశాస్త్రి జి దా పూ జి. కె. మురళీ మోహన్‌రావు జి. బాబురావు. జి. సత్యంజయ వి. గిరిరాజులు పి. ఆర్.నాథ్ డి. హెచ్ వెంకటేశ్వరరావు యం. నిర్మల, యం. రామారావు. కె. రామారావు (సీనియర్) సయ్యద్ జహీరుద్దిన్ పి.హెచ్. జోయా. కె. కృష్ణకుమారి. పి.రత్నకుమారి, కె. సుగుణావతి కె రామకృష్ణ ఇ లీలాగ్రేస్‌మార్త పి. ఎ. కుమార్ రెడ్డి, వి పి. కనకరాజు. యం. సాల్మన్, పి. రామకృష్ణారావు, జి సూరిబాబు, వి వెంకటేశ్వర్లు, వై. దుర్గారావు, కె రూస్పీలక్ష్మి, జి. ప్రకాశరావు. పి. రామారావు యం. రామదుండ్రమూర్తి, జి వెంకటేశ్వరరావు. కె శ్రీరామమ్మ. ఎ వెంకటరత్నం కె మోహనరావు.జి.సుగుణాబాయి. కె ముత్తీ.యం సుబ్బారావు.కె.సాంబశివరావు వై.ఎం. మోహనరావు. ఎ. నాగమల్లయ్య. డి ఆనమయ పి. రాజు జె. సత్యనారాయణరావు, వై. శేషారత్నం, జి. పార్వతి. జి. సుబ్బారెడి యన్. వి. హనుమంతరావు. కె సరళామారావు యం. కె సత్యదాస్. పి.హెచ్. విజయకుమార్, వి, ఆర్. జి. కృష్ణమూర్తి, పి. వెంకటేశ్వరరావు, కె వాసుదేవరావు. యం. లలిత. పి. హెచ్. రమేష్‌కుమార్. కె కోటయ్య. వి. బ్రహ్మానందవెన్నీ. యల్. వసుంధర. వై. నాగయ్య.

గుంటూరు జిల్లా

టి. చారుక్రిష్ణ. డి. హేమలత ఎ. రామయ్య. యస్. మల్లికార్జునరావు, పి. లక్ష్మయ్య. కె కేశారెడ్డి. కె నాగేశ్వరరావు. యం రోశయ్య. యం. శేషగిరిరావు, కె. శ్రీహరిరావు పి. రత్నం. డి. రాజారావు. వి. వెంకటేశ్వర్లు పి. వెంకటరెడ్డి. యన్. యం సుబా..యం వీరరవీంద్రనాథ్ పి హెచ్. శివశంకరరావు. వి యస్ ఆర్. కె. ప్రసాద్ జి సాంబశివరావు. కె పూర్ణచంద్రరావు. డి కొటిరెడ్డి. జి. రత్తయ్య. షంషాద్‌బేగమ్. జె. వి. సుబ్బారావు, షేక్ అబ్దుల్లా. జి. ప్రమీలాదేవి. జి. వీరయ్యచౌదరి డి. రాజశేఖర్. ఆర్. వి. మోహనప్రసాద్. కె. ఈశ్వర్‌ప్రసాద్, కె లక్ష్మీనారాయణ. పి. వెంకట రంగం. ఎ. సంజీవరావు. వి. కృష్ణమూర్తి, టి. జాన్. కె మోహనరావు. యన్. హనుమంతరావు చౌదరి. వి ఓ క్ష్మణ్ దాయ్యలు, పి. రత్నయ్య వి యానాదయ్య, డి. ప్రకాశరావు కె. వీరారెడ్డి యన్ నాగిరెడ్డి. కె. శేషిరెడ్డి ఉండ్రపాలి. టి. సుధాచంద్ర. ఇ. పి హెచ్ కోటేశ్వరరావు. యం. వెంకటేశ్వరరావు, సయ్యద్ బషీర్ అహమ్మద్. యన్. రాధాకృష్ణరావు. వి. గాంధి. యం. కృష్ణమూర్తి. పి. వి. మల్లికార్జునశర్మ. పణీంద్ర. వి. సింగయ్య. యం. యల్. భాస్కరరావు. పి. కోటీశ్వరరావు. జి. వందనం, కె. కోటేశ్వరరావు. యం. వెంకటసుబ్బాయమ్మ. డి. మాలతి. టి. వెంకటేశ్వరరావు, వై. వి. కృష్ణారావు. కె. వెంకటేశ్వరరెడ్డి డి. వెంకట రామరాజు. డి. భాస్కరరావు. వి. నర్సయ్య. వి. రామకోటేశ్వరరావు. యన్. టూపతిరావు. యన్. జయరావు, వై. వెంకటస్వామి. వి శివరామకృష్ణయ్య వై. స్వామి. పి. రాజరాజేశ్వరి. యం. ఉషారావు. యన్. రామమోహనరావు యన్. లక్ష్మీపతిరావు. జి. సుందరరామిరెడ్డి పి. విజయకుమార్ యం. వెంకటేశ్వరరావు. యన్. వెంట్రాయయ్య. జి. రామకృష్ణారావు. షేక్ జాన్‌సాహెబ్. యన్. యశ్వంతరావు. యన్. రామసారథి. డి. కృష్ణమూర్తి. వి. రామనాథ్. జహరున్నీసాబీగం. పి. మదన్ మోహన్ రావు. యం. వెంకటేశ్వరరావు. ఆర్ సీతారామాంజనేయ సాయిబాబా. యన్. జోసప్.

పశ్చిమ గోదావరి

కె సూరవరాజు, కె వి. కృష్ణమరాజు ఎ. అచ్యుతరామయ్య. వి. అమ్మిరాజు: టి యల్. పరోజనీదేవి. యన్. యస్ యస్. దేవి. పి. విష్ణుప్రసాద్‌రాజు. పి. సత్యనారాయణ. యన్. భరద్వాజ. పి. చంద్రశేఖర్. యన్. అప్పారావు. ఎ. జగదాంబ. యన్. నబీసాహెబ్. కె. వి జయలక్ష్మి. వి. వి. ప్రసాదరావు: యన్. సత్యనారాయణరెడ్డి. వి. సత్యనారాయణ. వి. కృష్ణమూర్తి. వి రామకృష్ణరాజు. కె. ఆంజనేయులు. కె సుధాకర్ కె జాజారెడ్డి. వి కోటేశ్వరరావు. ఎం. శ్రీపతి యం. రంగరాజు. ఆర్ సత్యనారాయణ డి. సత్యనారాయణమూర్తిరాజు. కె. మురళీ కృష్ణంరాజు. జి వెంకటేశ్వరరావు. యం. పాండు రంగారావు. ఎ. రాజేంద్ర ప్రసాద్ వి. విజోబాయి. పి హెచ్. గాంధి యన్ సూర్యకుమారి. పి. రామకృష్ణవేణి. కె. గాంధి తాతయ్య. కె. ఎన్. దామోదరం. షేక్ అబ్బాస్ అలి. యన్. భరద్వాజ. కె. యన్. సుధాకర్ యం. రామమోహనరావు. యన్. సత్యవతి. యన్. మనోహరం. డి. వి యస్ శర్మ. డి. మరియన్న. యన్. జి ఎన్ వన్. ఆర్. శ్రీనివాసన్. పి.హెచ్. సత్యనారాయణమూర్తి ఆప్పారావు. టి. లింగారెడ్డి. పి. రాధాకృష్ణమూర్తి. పి. నాగమణి. కె. సుబ్రహ్మణ్యం కె చిమ్మయ్య.

కరీంనగర్

డి. యన్. రెడ్డి. పి. వి. జగన్నాథరావు. లోకే రవీంద్రనాథ్. ఎ. నారాయణ.

వరంగల్

జి. రామచంద్ర. ఆర్. సురేందర్. పి. గోవర్ధనరావు. టి. శ్రీనివాసరెడ్డి. ఎ. బాలరాజు. డి. భగవాన్ రెడ్డి.

అమ్మం

యం. సుధాకర్. యం. శ్రీ రామారావు యన్. మల్లారెడ్డి. ఆర్. ఆర్. స్వామి పి. రంజిత్‌కుమార్‌బాబు. ఆర్. నాగేశ్వరరావు.

అనంతపురంజిల్లా

డి. వి. నారాయణ కె. వి. రెడ్డి యం. వీరన్న. డి. మహబూబ్ గాలిబ్. యల్. హనుమంతయ్య. యం. మణిబుల్. పి. బసప్ప. యన్. బొద్దన్న.

చిత్తూరు జిల్లా

పి హెచ్.నరసింహమూర్తి. ఎం వెంకయ్య పి. దామోదరం. యం. వెంకటరమణి.

నెల్లూరు జిల్లా

ఇ. శాంతిమోహన్. పి. వెంకారెడ్డి. టి. వెంకటేశ్వర్లు. యన్. పూర్ణచంద్రరావు. యన్ దస్తగిరిసాహెబ్. యం. రంగారెడ్డి. కె. బుజ్జిబాబు. కె. రామిరెడ్డి. కె. యల్. నారాయణరావు. యం. డి. ఖాదర్‌బాషా. కె. ప్రకాశరావు. షేక్ ఇమామ్‌హుస్సేన్. వి. నారాయణ. షేక్ అహమ్మద్‌బాషా. యన్. చిన రమణయ్య. వి. ఉండ్రశేఖరయ్య. యన్. ఎ. రషీద్. యన్. వి. రమణయ్య. యు. కె. మరీప్. పి. విజయానంద్. వి. కేశవరావు పి. కనకరత్నం. పి. శ్రీనివాసులు.డి. గోపాల

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర తరుణ జగతి

పౌత్సాహిక నాటక రంగం

పురోగమన మార్గాలు తెరవండి

లక్ష్యశుద్ధి లేనిదే లక్ష్యసిద్ధిలేదు ఆంధ్ర యువతీ యువకులలో ప్రతిభకు, ఉపజ్ఞకు లోటులేదు. కాని, వారిలో ఏదో కొరవడుతున్నది ఆ కొరతే పౌత్సాహిక నాటక సమాజాల అభివృద్ధి పాలిట శాపమై వెంటాడుతున్నది ఏమిటా కొరత? దానిని పూడ్చుకొనే మార్గమేమిటి? చదవండి వ్యాసం మీకే బోధపడుతుంది.

వివిధ రీతుల్లో అభివృద్ధి చెందిన తెలుగు నాటక రంగం ఈ నాడు చిన్నబోయి కూర్చున్నది. ఒకవేపు ఆశలు-ఆశయాలు- వేరొక వైపు ఆర్థిక ఇబ్బందులు, అనైక్యతా నేటి గ్రామీణ, పట్టణప్రాంతాలలోవున్న పౌత్సాహిక నాటకరంగాన్ని వెన్నుపోటు పొడిచాయి.

కన్యాశుల్కం నాటకంతో ప్రారంభమై, నవ్య దృక్పథంలో చిన్నాభిక ఇతివృత్తాలను స్వీకరించి ప్రగతి పథంలో ముందడుగు వేసిన నాటకరంగం ఇనుప విరిగిన రథంలా వడిపోయింది.

నటీదారులనే ఉత్సాహంగల యువకులూ వున్నారు, అపారమైన నాటక సాహిత్యమూ వున్నది. కాని, పరిస్థితీ-గమనమూ మాత్రమూ సరిగాలేవు. ఉదాత్త కొరవడినట్లు కనబడుతోంది.

పాతకాలం

గత దశాబ్దంలో మొత్తంగా పౌత్సాహిక నాటకరంగంలో గ్రామ గ్రామాన, ప్రతి పట్టణాన, మధ్యతరగతి ఉద్యోగులుగల కార్యాలయాలలో, విద్యాలయాలలో నటులకు కొత్తకొత్త సంస్థలెన్నో శ్రద్ధతోడుడి తమ శక్తివంచన లేకుండా పనిచేశాయి అంతకుముందు దశాబ్దంలో ఆంధ్రదేశం మూలమూలలా గల కళాభిలాషుల్ని - కళాకారులుగా రూపొందించి, ప్రజానాట్యమండలి ప్రభంజనీయమైన పాత్రను నిర్వహించింది. రాజకీయ, సామాజిక సమస్యలను పరికొత్తరీతుల్లో ప్రజల ముందుంచటానికి రచయితలు అనేక ప్రయోగాలుచేసి- అనేక ప్రయోజనాలు సాధించారు.

వివిధ ప్రయోగాల మూలంగా నాటకరంగంలోకి అనేక మంది కళాకారులు కొత్త కొత్త రూపాలను ప్రవేశపెట్టిన, పరికొత్త విలువలు కూర్చినా, దేశం నలు దిశలా ప్రకాశింపగల లక్ష్యం-కళాకారులలో కొరవడగా కనబడుతోందని ఎన్నున్నది.

పడగిడుతున్న ఏనిమహారంగంతోపాటుపోతే పడాలని ఆశపడి-సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేక-సాంకేతిక పరిజ్ఞానం తమ చేతులలో పుడీ ఆర్థికమైన శక్తిలేక కొందరు పెద్దలు నాటకరంగంలో రాణించలేకపోయారు.

నాటక రంగంపట్ల సదభిప్రాయమూ వుండి నాటకోద్యమం యొక్క అవసరాలను గుర్తించి వ్యాపార దృక్పథంలో ఏవిధమైనా ప్రవేశించి అడుగు రాణించలేక కొందరు దెబ్బతిన్నారు

రంగస్థలంపైన పెట్టుబడి పెట్టి ప్రదర్శనాన్ని జయప్రదం చేసే దశ వచ్చేసరికి కోరికలు అందిరాని కళాకారులు తమ శక్తి సామర్థ్యాలను నీరసింపజేసుకొని నిరుత్సాహంతో కృంగిపోతున్నారు.

తరంగం

యవ్వనం పురకలువేస్తున్న కాలంలో కళను జీవితలక్ష్యంగానాక, తాత్కాలికమైన మానసోల్లాసం కోసం స్వీకరించి క్రమబద్ధంగా నడిచేయకలేక - వూహించుకొన్న గమ్యాన్ని చేరలేక అనేకమంది యువ కళాకారులు అనవసరంగా దనం వెచ్చించి, గృహస్థులు కాగానే నాటకరంగానికో పెద్ద నమస్కారం పారేస్తున్నారు

మొత్తంగా చూచినపుడు దేశం స్వాతంత్ర్యం కొరకు తదుపరి నాటకరంగాలు క్షీణత

మైత్రేయ

మనుగడ తీరు - అభివృద్ధి చెందిన రీతి ఆరోగ్యకరంగా లేదనే చెప్పాలి. 'గానుకు అడుగు తీసుకొన్న దర్జీ గుణకనుటి తెచ్చినట్లు' పౌత్సాహిక నటకులు తాము వూహించేది వేరూ, కృషిచేసేది వేరూ, ప్రదర్శన స్థాయిని చేరడంవేరుగా తయారయింది. సంస్థలు చిరకాలం మనడంగూడా అయదయింది.

ఈ దశాబ్దిలో తిరిగి కొత్త నాటక సమాజాలు ఏలుస్తూనేవున్నాయి. గతశాబ్ది కొంతంలో తక్కువే అన కొత్త సమాజాలూ దాలా వెలిశాయి.

ప్రస్తుత దశలో ఆంధ్రదేశం యొక్క అనేక ప్రాంతాలలో నాటక పోటీలు నిర్వహింపబడుతున్నాయి. కాస్తో కూస్తో నాటక సాహిత్యంతోనూ, సాంకేతిక నైపుణ్యంతోనూ పరిణతయం ఏర్పరచుకొన్న సమాజాలన్నీ తమ లక్ష్యం ఏదో ఒక పోటీలో పాల్గొని బహుమతులు పొందడంగానే మనుగడసాగిస్తున్నాయి. ఏ వెనుక అనేక మంది లక్ష్యం నాటక రంగంలో కొత్త రీతులు సృజించడం గాకుండా, ఏవిమాలలో స్థానం సంపాదించుకోవటంకోసం వారి శక్తినంతా వెచ్చిస్తూ నాటకరంగంలో క్రమక్షయించిన ప్రతిష్ఠకోసం నాటక కృషిచేయడం కనబడుతోంది.

పేరొక వైపునుండి పాత్రలను, వాటి వాటి విశిష్టతలను గుర్తించకుండానే ఆ నాటక సమాజం మనుగడకు మూలమైన వ్యక్తిని ప్రధాన పాత్రలకు ఇవ్వడం - ప్రదర్శనకు యోగ్యమైన స్థాయిని రిహార్సల్సులో సాధించకుండానే ఏదో ఒక తేదీని దృష్టిలో పెట్టుకొని ఎలాగోలా నాటకం అడా మనిపించేసుకోవడం కూడా సర్వసాధారణమై పోయింది. ఇటువంటి కారణముల చేత నాటక రంగంలో పౌత్సాహిక నటకులు వివిధస్థాయిలలోనివారు ప్రత్యేకమైన చరిత్రను ఎవరూ సాధించలేక పోయారు.

అలాగని పౌత్సాహికులలో ప్రతిభా వంతులు లేరనడం కూడా దాలాదు ప్రాహవం. అవుతుంది. సమష్టి లక్ష్యమూ - సామూహిక కార్యక్రమం మాత్రంలేవు. ఎందుచేత నంటే రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆర్థిక వ్యవస్థ - దాని సాంఘికమైన మార్పులు - నడవడిక రెండవ యుద్ధానికి పూర్వంకన్నా విచిత్రమైన రీతుల్లో నేటికది విస్తరించింది. పూర్వం అతిధనికులు - అతి పేదలుగావున్న సంఘంలో నేడు అటు ఇటుకానివాడు, అన్నీ తెలిసినవాడు - ఏమిచేయటానికి సాహసము లేనివాడు అసంఖ్యాకులయ్యాడు.

ఆ సంధి లక్షణమే సంఘంలో వివిధ స్థాయిలలో కనబడుతోంది. రాజకీయాలలోనూ, నాటకరంగంలోనూ విశేషంగా ప్రతిబింబిస్తూంది.

కీ. శే. బళ్లారి రాఘవ పౌత్సాహిక నటకులుగానే వృత్తి నటకులతోపాటుగా జీవితలక్ష్యాన్ని పూర్తిచేసుకున్నాడు. కాని నేటి స్థితిగతుల్లో ఆర్థిక బలం వుండి. నాటకరంగంలో కృషి చేయగల అవకాశాలు వున్నవాడున్నా, నాటక

(మిగతా 6 వ పేజీలో)

మనవి

'విశాలాంధ్ర'లో ప్రతి శుక్రవారం వెలువడుతున్న 'తరుణ జగతి' ఆంధ్ర యువతీ యువకులది.

'తరుణ జగతి'కి మీ విమర్శలు, సలహాలు, సహాయ, సహకారాలు అర్థిస్తున్నాము

'తరుణ జగతి' రూపురేఖలు తీర్చి దిద్దడంలో మీ రంతా పాల్గొన ప్రార్థన.

సం:

'ఎందుకు?'

మనోవికాసానికి మూలమైన ప్రశ్న

"ఎందుకు?" అనే ప్రశ్న మానవుని మెదడులో ఎప్పుడు ఉత్పన్నమైనదో ఆ క్షణం నుంచే మానవ మనోవికాసానికి ప్రాతిపదిక ఏర్పడింది

పోటెత్తిన సముద్ర తరంగాల లయక్రమాన్ని గమనించిన కళాపిపాసి కవితకు రూపురేఖలు దిద్దాడు. అద్దంలో సూర్యకిరణాలు ప్రతి బింబిత్తడం చూసిన జ్ఞానపిపాసి శిమెరాను తయారుచేశాడు. ఆలస్యాన్ని తిలకించిన వివేదనాపరుడు వెలుగునీ, వేడినీ ఒకగోట విద్యుత్తును సృష్టించాడు.

'ఎందుకు?' అన్న ప్రశ్నలో వారంతా బయలుదేరి, ఆ ప్రశ్నకు సమాధానం కనుగొనడంలో ఘన కార్యాలు సాధించ గలిగారు.

"ఎందుకు?" అన్న ప్రశ్నలో గర్భితమై యున్న విప్లవకర స్వరూపాన్ని, ప్రాధాన్యాన్ని, మనలో ఎందరం పూర్తిగా గ్రహించాము?

పసిపిల్లలు ప్రతిదీనిత్యం "ఎందుకు" అన్న ప్రశ్నను తమ తల్లిదండ్రులను వేస్తుంటారని తెలుసున్నది.

'ఎందుకు?' అని పిల్లలు ప్రశ్నించడం, "అది అంతే!" అనో, 'నాకు తెలియదు పో' అనో పెద్దలు విసుక్కోవడం, కద్దు. పెద్దలు అలా కసుడుకోవడం పిల్లల మనోవికాసానికి అవరోధం కలిగిస్తుందన్నసంగతి మనలో ఎందరం గ్రహించగలుగుతున్నాము?

"ఎందుకు?' అని ప్రశ్నించే స్వరానాన్ని పిల్లలలో పెద్దలు పెంపొందిందాలి. అలా పెంపొందించినప్పుడే పిల్లల మనస్సు విశదమవుతాలికోద్దుతుంది. అలాకాక, అస్వరాన్ని తుంచివేస్తే, అతను అలోచనాపరుడుగా కాక, అలోచనాహీనుడుగా పెరిగి పెద్దవారవుతాడు.

"ఎందుకు?" అన్న ప్రశ్నకు సంబంధించిన జాతీయతనాను ఇదే పేజీలో మరొక చోట ప్రచురిస్తున్నాము. చదవండి.

"అందరి ఆలోచనలు కలబోసుకొందాం"

ఆర్యా,

ఆంధ్రయువతీ-యువకుల ఆశలకు, ఆశయాలకు, తరుణజగతిని చక్కని ప్రతిబింబంగా తీర్చి, దిద్దుతున్నందులకు మా పాలకోదేడు జాతీయ విద్యార్థి సమితి తరపున మొట్టమొదట మీకు అభినందనలు తెలుపుకొంటున్నాము.

నేటి యువతరాన్ని పట్టి పీడిస్తున్న వివిధ సమస్యలపై 'తరుణ జగతి' చర్చా వేదిక నెంకొల్పి, విద్యార్థులు, యువకుల నుండి దర్శనాన్నోన్నించి, యువతరాన్ని నిర్విస్తబ్ధపరుస్తుందని భావిస్తున్నాను మన జాతీయత నేత్రహా పెట్టుకొన్న లక్ష్యమే దీని గమ్యమై ఉండాలి.

నేటి యువకులలో ఉన్న నిరాశ, నిస్పృహలను పారద్రోలి, వారిని చైతన్యవంతులుగా చేయాలి. జాడలాలను, పానకాలను పోగొట్టి యువజనుల మనోవికాసానికి శరీరదార్ఢ్యానికి కృషి చేయాలి సాంస్కృతిక కార్యక్రమాలపై వున్న విద్యార్థుల, యువకుల, పొరుపునున్నవి లనుమళ్ళించాలి. అశుచి, అశుద్రత, అంటరాని తనం అనిద్యలను రూపుమాపవలసిన అవసరం దదువునేర్పిన మనపై ఎంతగానైనా ఉంది. వీటిని పారద్రోలడానికి మనం కృషి చేయకపోతే అది ఆత్మద్రోహమే కాక దేశద్రోహం కూడా అవుతుంది.

మనం తర్పలు జరపటంతోనే సరిగాదు. వాటిని అమలుజరుపుటకు చిత్తశుద్ధితో పూనుకొనాలి. నేను X క్లాసు చదువుతున్న విద్యార్థిని. నాకున్న పరిధిలోనే నా చదువుకు భంగం లేనిరీతి విద్యార్థులలో క్రియాత్మక చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో ప్రయత్నిస్తున్నాను.

మా స్కూలు విద్యార్థులందరం కలిసి ఒక విద్యార్థి సమితిని పెట్టుకొన్నాము విద్యార్థుల్లో జాతీయభావం పెంపొందింపచేయటమే దీనిలక్ష్యం.

మేం వారాని కొకసారి దిబేట్సు జరుపుకొంటున్నాం, పరిశ్రమల జాతీయం, ఆహార సమస్య, నాగారార్జున, జాతీయభావ-మున్నగు రాజకీయ సమస్యలపై గూడ దిబేట్సు పెట్టుకున్నాం, విద్యార్థులకు పేపరు చదవడమనే మంచి అలవాటు చేయడంకోసమే రాజకీయ సమస్యలపై దిబేట్సు పెట్టుకొనడం జరిగింది.

వర్ణాంతర వివాహాలు, నేటి సమాజంలో స్త్రీల పాత్ర, మతాలు, కులాలు మున్నగు సాంఘిక విషయాలపైగూడ దిబేట్సు ఏర్పాటు చేస్తున్నది. సమాజం పుట్టుపూర్వోత్తరాలు తెలిసికోవడం. కోసమే ఈసాంఘికవిషయాలు దిబేట్సు పెట్టుకోవడం జరిగింది.

మేం ఒక వత్తకను వెలువరిస్తున్నాం, నాటికలు ప్రదర్శిస్తున్నాము

మా ఉపాధ్యాయులు తక్కుటి అదర్శ ఉపాధ్యాయులు. శ్రీ వేమూరి వెంకట్రామయ్య గారు నేషనల్ ఎవార్డుపొందారు. మా తెలుగు పండితులు శ్రీ ఇందుకూరి సూర్యనారాయణ రాజుగారు మా దిబేట్సులకు అధ్యక్షతవహించి తక్కుటి సలహాలను ఇస్తున్నారు ఈదిబేట్సు ఇంతవరకు వట్టుదలగా జరగడానికి వారే కారణం.

మా స్కూలును, మమ్మల్ని పొగడుకొందామన్న ఉద్దేశంతో దీని ని వ్రాయడంలేదు. మా అనుభవాలను మీముందు పెడుతున్నాను. మా చదువులకు భంగంలేకుండా మేం మిత్రులం ఏ ఏ రంగాల్లో పాటుపడడానికి వీలవుతుందో చక్కగా కొంతమంది బాలురు మూగివున్నారు.

"బాయిర్ థీరమ్"ను గురించి వారు చర్చిస్తున్నారు ఈ థీరమ్ డిగ్రీ కొద్ది పాశ్చాంతాలలో చేరలేదు, థోస్టు (గ్రాడ్యుయేట్ విద్యార్థులు మాత్రమే ఈ 'థీరమ్' అధ్యయనం చేస్తారు.

ప్రొఫెసర్‌గారి భార్య భోజనం నిర్దేశం చేసింది అది చల్లారిపోతున్నది. కాని, వారి ధ్యాన భోజనంమీద లేదు

చర్చను సమీక్షిస్తూ ప్రొఫెసర్ యిలా వివరించారు:

"చూశారా, రుజువుకు మనం అనేక పద్ధతులు అనుసరించినా, ఒకేరకమైన నిర్ణయానికి రాగలిగాము, కళకు, గణితశాస్త్రానికి గల తేడా యిక్కడే వుంది. గణితశాస్త్రం హేతుబద్ధం, కళ హేతువుకు అతీతం.'

కాని సుప్రసిద్ధ విజ్ఞాన శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ ఒక సందర్భంలో అన్నారు. విజ్ఞానశాస్త్ర భావనలో సైతం కవితాంశ వుంది, విజ్ఞానశాస్త్రానికి, విజ్ఞానానికి, విజ్ఞానానికి సంగీతానికీ ఒకే రకమైన భావనాత్మకమం అవసరం అని.

సైబీరియాలోని గణితశాస్త్ర బోధక విజ్ఞాన శాస్త్ర పాఠశాలను నెలకొల్పినవారిలో ఒకరైన అకడమిషియన్ మైఖేల్ లావ్రెంట్‌యేవ్ అమెరికాను సందర్శించి, స్వదేశం తిరిగివస్తూ, నవిమాలా ఒక మొనలినిపట్టుకొచ్చారు.

అమొనలిని విద్యార్థులకు చూపెట్టి, "నేను దీనిని అంతదూరం నుంచి ఎందుకు పట్టుకొచ్చారనుకున్నారు? చూడడానికి అవసరాంగాకపోయినా ఈ బంతువునుంచి మనం నేర్చుకో వలసినది ఒకటి వున్నది. వెనకడుగు వేయడం దీనికి చేతకాదు. ఇది ఎప్పుడూ ముందుకే పోతుంటుంది. సుప్రసిద్ధ శాస్త్రవేత్త రూదర్‌ఫర్డ్ తన లేబొరేటరీ గోడపై మొనలి చిత్రం గీయుండటంలో అర్థం, అంతరార్థం ఇదే"

ఈ పాఠశాలను చూస్తుంటే, నోబెల్ బహుమతి గ్రహీత, సుప్రసిద్ధ బ్రిటిష్ భౌతిక విజ్ఞాన శాస్త్రవేత్త ఆర్థిథామ్సన్ రచించిన "సమీప భవిష్యత్తు', అనే గ్రంథం గుర్తుకొచ్చింది. చీకటాంపత్తిలోపి చిన అశేష జన సామ్యానికి ఉద్యోగ వసతి చూపించే విమిత్తం మన మనిమనుమలకాలం వాటికి కూడా అత్యంతికి అవకరించని ఇప్పటిపాఠపద్ధతులను పట్టుకొని ప్రాకులాడక తప్పదేమోనన్న భయం పట్టుకు పీడిస్తున్నదని ఆయన తన గ్రంథంలో రాశారు.

ఏకీనికి మానవులంతా ఏదో ఒక రకమైన శక్తి సామర్థ్యాలతోనే పురుడాడు కాని వాటిలోని శక్తి సామర్థ్యాలు రాణించడానికి, పురోగమించడానికి, అనువైన పరిస్థితులు కల్పించి అలాంటి అవకాశాలకు నోచుకొని మాత్రమే బుద్ధి హీనులుగా తయారవుతారు. ఈ వాస్తవాన్ని గుర్తిస్తే నిరాశ, నిస్పృహలకు తావులేదు.

["సోవియట్ ఉమన్"లో వ్లాడిమిర్ నోర్డోకిన్, థియోడార్ గ్లాడ్‌కోవ్ రచన ఆధారంగా]

"Account Test - Executive officers, Part I, II, P W, D & Zilla Parishad tests - Postal Tuition offered - prospectus Free-Apply Account Test Institute, Madras-8."



రేడియో

శనివారం, ఫిబ్రవరి 27
శక 1886 ★ ఫాల్గుణ 8

విజయవాడ

347.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; ప్రసార విశేషాలు. 6-40 అం. వా: 6-45 భక్తి రంజని - శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం. 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె. వా. 7-15 సంగీత శకలు: 7-30 వార్తాబ్బందము: 8 00 అం. వా: 8-15 (పాంజలి: 8-30 డి. పాండురంగరాజు: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 రేడియో కళాశాల. 1-30 వార్తలు - వ్యాఖ్యలు. 1-40 హిం. వా: 1-50 తె.వా: 2-00 వాతావరణ సూచనలొమ్మరిల్లు: 2-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థులకు. 7-00 తె వా 7-15 గ్రామస్థులకు: 7-30 దేవాలయ శిల్పం - ప్రసంగం 7 40 చిత్రపాట. 7-45 సర్వనామం - నాటిక: 8-00 శ్రోతలు కోరిన పాటలు: 8-30 రేడియో మ్యూసికల్: 8-45 లలిత సంగీతం: 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం. వా: 9-15 అంగ్ల మున: 9-25 విరామ సంగీతం: 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం: 11-00 అం. వా. 11-05 ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం - భక్తిపాటలు: 7-20 డి. కె పట్టమ్మాళ్ 7-45 భజ్వారి. నాట్: 8-00 అం. వా: 8-15 విజయవాడవలె: 8-30 విజయవాడవలె: 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11-45మా: పాఠశాలలకు(ఉర్దూ): 12-15 హై. వి. వలె. 12-30 కార్మికులకు: 1-00 వి. కలే. 1-30 స్వరవల్లరి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, సుగంధంగీత్. 2-10 ఉ. వా: 2-20 చహల్‌చహల్. 2-55 (కోతల ఉత్తరాలకు జవాబులు ఉర్దూ): 3-00 కన్నడ(కోతలకు, 3 15 మరాటీ కోతలకు: 3-30 బాలానందం, 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై. వి.వలె: 7-00 తె. వా: 7-15 హై. వి వలె: 7-30 చిత్రసీమ: 7-45 వి. కలే: 8-00 హై. వి. వలె: 8-20 ప్రసంగం (ఉర్దూ). 8-30 డి కలే: 8 45 ఈమాసపు పాట. 8-50 విరామసంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 వి. కలే: 11-00 అం. వా: 11-05 దాయాదుల సమాప్తి - జన గణమన.

హైదరాబాద్ - బి

కడప

285.5 మీ (1130 కి.హెర్ట్జ్)

విశాఖపట్నం

322.8 మీ (930 కి.హెర్ట్జ్)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (7255 కి.హెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె: 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కి.హెర్ట్జ్)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కి.హెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11.45 క్లారినెట్. 12-30 హై. ఎ. వలె: 2-01 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి: 2-19 లలితసంగీతం; 2-30 శ్రీ వేంకటేశ్వర కల్యాణం: 3 30 హై ఎ. వలె: 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 హై. ఎ వలె: 8-00 క్లారినెట్: 8 45 హై ఎ వలె: 9-15 జానపద గేయాలు. 9-30 హై. ఎ వలె: 11.05 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కి.హెర్ట్జ్.)
60.98 మీ (4920 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-40 అం. వా: 6.45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సుప్రభాతం. 7-30 క్లారినెట్. 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

4190 మీ (7160 కి.హెర్ట్జ్)

మధ్యాహ్నం: 1-00 కదంబం: 1-30 అం. వా. 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

3-30 పిల్లలకు (తమిళం) 4-20 పిల్లలకు (ఆంగ్లం): 5-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా. 6-05 (ప్రాంతీయ కెయిదిగళ్. 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు - ఆంగ్లం. 6-30 కార్యక్రమ వివరణ - తమిళం. 6-35 క్లారినెట్. 7-00 తె. వా: 7-15 సంగీతమాల. 7-30 వాటకోత్సవం (తిరుచ్చి రిలే): 8-30 విష్ణుబ్రహ్మణ్య అయ్యర్: 8-50 పాల్గ మెంబ సమీక. 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా 9-15 ఆంగ్లమున: 9-30 ఆంగ్ల ప్రసంగం: 9-40 విరామ సంగీతం: 9-45 పాశ్చాత్యసంగీతం. 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

కేరళ రాష్ట్రంలోని 9 జిల్లాలలో 133 రేడియో కేంద్రాలలో మార్చి 4 వ తేదీన జరిగే ఎన్నికలకు అవసరమైన 88 లక్షల బ్యాలట్ పత్రాలను అచ్చువేసి, పోలీసుల రక్షణలో అయా కేంద్రాలకు పంపించినట్లు వేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

ద్విభాషా పద్ధతి ఎక్కువకాలం ఉండరాదని శ్రీ నందా

రాజ్యసభలో భాషాసమస్యపై చర్చకు సమాధానం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23

కేంద్రప్రభుత్వ యంత్రాంగంలో దీర్ఘకాలిక ద్విభాషా పద్ధతి యెక్కువకాలం వుండరాదని రాజ్యసభలో ప్రభుత్వ భాషావిధానంపై జరిగిన చర్చకు సమాధానం యిస్తూ హోంమంత్రి గుల్జారీలాల్ నందా అన్నారు.

కేంద్ర పరిపాలనా యంత్రాంగం నుండి ఇంగ్లీషును తొలగించాలంటే యెంతకాలం పట్టుతుందో తనకు తెలియదని ఆయనన్నారు.

ఆయన తన ప్రసంగంలో, దేశంలో హిందీ భాషగా ఇంగ్లీషు భాష స్థానే హిందీని వుపయోగించుకోవడానికి ఎంతకాలం పడుతుందో నాకు తెలియదు. సాధ్యమైనంత త్వరలో హిందీ భాషేతర ప్రజలు హిందీని నేర్చుకొని, హిందీని అంగీకరించేంత వరకు మనం వేచియుండాలి. పార్లమెంటు సంబంధించిన వారికి దట్టమైన హామీలను యివ్వవలసివుంది. ఆ కారణాన ఇంగ్లీషుభాషను తొలగించి హిందీని బలవంతంగా రుద్దడ మనేది లేదని ఆయన అన్నారు.

"స్వాతంత్ర్యం లభించిన 17 సంవత్సరాలయినా ప్రాంతీయ భాషలను, హిందీ భాషను ప్రభుత్వం అభివృద్ధి చేయలేక పోయింది"

భాషా సమస్యపై రాజధానిలో జరుగుతున్న ఉన్నతస్థాయి చర్చల గురించి ప్రస్తావిస్తూ, ఆ చర్చలు గౌరవప్రదమైన పరిష్కార మార్గాలను సూచించేలా వుంటాయని తనభావిస్తున్నానని అన్నారు. అటువంటి చర్చలు భారత ప్రజలకు యెంతో ఉపయోగపడగలవని ఆయన అన్నారు. భాషా సమస్యపై ఎటువంటి సిఫార్సులు వచ్చినా అమోదానికిపార్లమెంటులో వాటిని పెట్టవలసి వుందనికూడా అన్నారు.

నందా తన సమాధానంలో ఏ భాషను బలవంతంగా ప్రవేశ పెట్టరులేదు రాష్ట్రాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు యేదో ఒక భాష కావలసి వచ్చింది దానికి హిందీని మనమంతా ఒప్పుకొని రాజ్యాంగంలో పైకం నిర్ణయించాము రాష్ట్రాలలో ఇంగ్లీషు క్రమేణా తగ్గించబడుతుంది. ఆ భాషా స్థానంలో ప్రాంతీయ భాషలు అక్రమించుకొంటున్నాయి. కాని రాష్ట్రాలమధ్య ఒక లింకు భాషకావలసివస్తుందన్నది లేకపోతే రాష్ట్రాలు విడదీయబడి జాతీయతకు భంగంకలుగుతుందని ఆయన అన్నారు.

కేంద్ర స్థాయిలోవున్న అధికార భాషను జాతీయ లింకు భాషను ప్రత్యేకంగా గమనిస్తూ జాతీయ సంధానభాష పురోభివృద్ధికి పాటుబడాలని గూడా నందా అన్నారు.

అటువంటి ప్రయత్నంలో బలవత్తరంగా ఆ లింకు భాషను ప్రవేశ పెట్టరాదని ఆ భాష సహజ అభివృద్ధికోరి పనిచేయాలని ఆయన అన్నారు. వివిధ ప్రాంతాల భాషలలోవున్న పదాలు లింకు భాష అయిన హిందీ భాషలోనికి తర్జుమా చేయవలసివుంది. అందువల్ల అన్నిప్రాంతాలవారివాటాలు అందులో ప్రతిబింబిస్తాయి. అటువంటి పద్ధతికి హిందీ భాషీయులు ఒప్పుకోరు. కాని వారికి యిష్టమైనా కాకపోయినా లింకు భాష అయిన హిందీ అభివృద్ధి అలాగనే కొనసాగుతుందనిఅన్నారు.

అధికార భాషాసమస్యను గురించి మాట్లాడుతూ, పరీక్షలో, పర్వీసులలో పాల్గొనేవారి యిష్టానుసారమే జరుగుతుందనీ, వారికి యెటువంటి అటంకమైన పద్ధతి కల్పించలేమని నందా అన్నారు.

హిందీభాషను అభివృద్ధిచేయడానికి పాధ్యమైనంత త్వరగా పనిచేయవలసి వుంటుందనీ, హిందీని ఉపయోగించడం త్వరితగతి ప్రవేశ పెట్టవలసి వుంటుందని హిందీని అధికార భాషగా లింకు భాషగా తయారుచేయడానికి తక్షణ కర్తవ్యాలను తీసుకోవలసి వుంటుందని ఆయన అన్నాను.

యు. డి. యస్. సి. పరీక్షలను అన్ని ప్రాంతీయ భాషలలో జరపాలన్న విషయం మీద మాట్లాడుతూ, ఆ పరీక్షలు హిందీ, ఇంగ్లీషు భాషలలో జరుపుతారని, అన్ని ప్రాంతీయ భాషలలో జరపడానికి వీలుండదని అలా జరపడానికి కొంతకాలం పడుతుందని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు భూపేష్ గుప్త మాట్లాడుతూ హిందీ మాతృభాషగా వున్నవారు బయటవారిపట్ల యెక్కువ ఉపయోగం వుంటుందని, ప్రాంతీయ భాషలలో ఆ పరీక్షలు జరుపకపోయిన హిందీభాషేతరులకు కొంత కష్టదాయకంగా ఉంటుందికదా అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు సమాధానంగా నందా అటువంటి అసమానతలను ఉద్దేశించే మోడరేషన్ పద్ధతిని ప్రవేశ పెట్టారని అన్నారు.

హిందీయేతర ప్రాంతాలకు కేంద్రనుండి పత్యుత్తరాలన్ని హిందీలోనే వస్తువస్తున్నాయని భూపేష్‌గుప్తా ఏ. యస్. రామస్వామి అడగగా అటువంటిదేమీ జరగలేదని హోం మంత్రి అన్నారు. రామస్వామి తగిన విరూపణ తన దగ్గర వుందని అన్నాడు.

ఆహార మంత్రిత్వ శాఖ సమ్యుక్తార్థ ఉపసంహరణ గురించి ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ వాటిలో ఉపయోగించిన భాష అస్పష్టంగా వున్నందున ఉపసంహరించుకోవలసి వచ్చిందని నందా అన్నారు.

భాషా సమస్యమీద ప్రభుత్వం అపోహలను సృష్టించిందన్న వార్తలను ఆయనఖండించారు.

మద్రాసులో భాషా వ్యతిరేకోద్యమానికి పోటీ కమ్యూనిస్టులు. డి. యం. కె. వారు కొంతమంది రాజ్యవంతులు కారణమని భక్తవత్సలం చెప్పిన సంగతి ప్రస్తావిస్తూ లెఫ్ట్ రైట్ కమ్యూనిస్టులని వాడారు

భూపేష్ గుప్తా ఆగ్రహంతో భాషా విధానంపై 'మా పార్టీ వైఖరి అందరికీ తెలిసినదే. మా పార్టీమీద యెందుకు అపవాదులేస్తారు.

నందా - దేశంలో లెఫ్ట్, రైట్ లులుగా కమ్యూనిస్టులు విభజించబడ్డారని మీరు అంగీకరిస్తారా?

భూపేష్‌గుప్తా: మీరు చెప్పేది ప్రతిదీ వ్యతిరేకిస్తాను.

భూపేష్‌గుప్తా పోటీ కమ్యూనిస్టులమీద తయారుచేసిన శ్వేతపత్రం తప్పులతడక అనీ, అబద్ధాల పుట్ట అనీ అన్నారు.

విదేశాలలో అమెరికా 'శాంతి' సేనలను రెట్టింపు చేస్తారట

లెక్సింగ్టన్, ఫిబ్రవరి 22

వచ్చే నాలుగు సంవత్సరాలలోను విదేశాలలోని అమెరికా శాంతి సేనలను రెట్టింపు చేస్తామని ఆ సేవల సంఖ్యను 26 వేలకు పెంచుతామని విదేశాలలో స్వాతంత్ర్యం గురించి ఆ 'యోధులు' వసిగట్టుకొని ప్రచారం చేస్తారని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ యూనివర్సిటీ సభలో ప్రసంగిస్తూ ప్రకటించాడు.

"అమెరికా చాలా భాగ్యవంతమైన దేశం ఎంతో బలవంతమైన రాజ్యం అత్యంత ప్రాముఖ్యంగల దేశం. అలాంటి దేశం మిగతా ప్రపంచాన్ని వదిలి పెట్టడం కల్ల" అని ఆయన అన్నారు.

ఇప్పుడు ప్రపంచంలోని 46 దేశాలలో 3 వేల మంది అమెరికన్ యువతీ యువకులు శాంతి సైనికులుగా పనిచేస్తున్నారట. వీరు గూఢచారులుగా పనిచేస్తున్నారని అనేక దేశాల వారు దీనిని బహిష్కరించారు.

అమెరికా విమాన దాడుల ఖండనకు బ్రిటన్ నిరాకరణ

లండన్, ఫిబ్రవరి 23

లావోస్‌పై అమెరికా జరుపుతున్న విమాన దాడులను ఖండిస్తూ జెనీవాసభ రాజధాన్యాలకు జెనీవా సభ సహాధ్యక్షులైన రష్యా బ్రిటనులు సంయుక్త సందేశాన్ని పంపాలని మాస్కో చేసిన సూచనను లండన్ తిరిగి నిరాకరించింది.

లావోస్‌లో 9 అమెరికా విమానాల కూల్చివేత

లావోస్‌లో పాథెట్‌లావో ఆక్రమణలో నున్న సామకేసాంతంపై గత శుక్రవారం నాడు దాడి జరిపిన అమెరికా విమానాలలో తొమ్మిదింటిని నేలకూల్చామని, యింకా అనేక విమానాలను కూల్చివేశామని పాథెట్‌లావో రేడియో ప్రకటించింది.

యువజన కాంగ్రెస్ దౌర్జన్యం

జనగామ, ఫిబ్రవరి 22

వరంగల్ జిల్లా జనగాంతాలూకా కిష్టాపురం గ్రామంలో యువజన కాంగ్రెసువారి బలామణి అవుతున్న గూండాలు గాదె నారాయణ వాయ కత్వాన కొనడబోయిన వీర మల్లయ్య ఇంటిపై దాడి జరిగింది. ఈ గుంపులోనివారు వీర మల్లయ్యను వడదోశారు.

కర్రలు, గొడ్డళ్లతో వీరమల్లయ్య ఇంటిని దుట్టి వేశారు. మరికొందరు అతనిభార్యను పట్టుకొని ఆమె జుట్టును కత్తిరించారు కొన్ని సొమ్ములు, డబ్బు దోచుకున్నారు. ఆ రాత్రి ఈ విషయాన్ని వివరంగా పోలీసు వారికి దరఖాస్తు రూపంలో తెలుపుకోబడింది.

14 వ తేదీన జనగాంనుండి సబ్ యిన్‌స్పెక్టరు వచ్చి పై సంఘటనను విచారించి దుండగులను అరెస్టుచేసి తీసుకెళ్ళారు.

రేపల్లె తాలూకాలో అంచనాలు మించిన పార్టీ నిధి వసూళ్లు

రేపల్లె, ఫిబ్రవరి 22

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్ళ సందర్భంలో జిల్లా సమితి కార్యదర్శి శ్రీ వేమూలపల్లి కృష్ణ వివిధ గ్రామాలను తిరిగారు వీరి వెంట తాలూకా నాయకులు శ్రీ యం. లు మేకా కోటేశ్వరరావు, ముత్తవరపు కోటేశ్వరరావు, బలరామయ్య, కృష్ణమూర్తి మొదలైనవారు ఉన్నారు.

ఈ సందర్భంలో క్రింది విధంగా వార్తా నాలు వసూళ్ళు అయ్యాయి.

రేపల్లె రు. 1700 లు. పేరపూడి రు. 300. పైనేనివారిపాలెం రు 100, అప్పాపురం, గురునాథపగార్‌లలో రు 400, నిజాంపట్నం రు. 200. పల్లూరుపాలెం రు. 300. మొత్తం రు. 3000 లు వార్తానాలు, వసూళ్ళు రు 1000 లు అయినవి.

తాలూకాలో రు.5000 లు వసూలు చేయాలని ఖరారుతో క్రితం తాలూకా సమితి నిర్ణయించింది. ఇంకా తిరగవలసిన గ్రామాలు ఉన్నవి. అనుకొన్న కోటా పూర్తి అవుతుంది. ఈ సందర్భంలో తాలూకాలో రెండు బహిరంగ సభలు జరిగాయి.

నిజాం సత్రం బహిరంగసభకు శ్రీ నిశినం సుందరరామయ్య అధ్యక్షత వహించారు. రెండవ బహిరంగసభ నల్లూరిపాలెంలో మండ భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. పై సభలో కమ్యూనిస్టునాయకులు శ్రీ వేమూలపల్లి కృష్ణ, శ్రీ తురిమెళ్ళ గోవిందయ్య, తాలూకా సమితి కార్యదర్శి శ్రీ వెలుగోటి బలరామయ్యగార్లు వివిధ సమస్యలపై మాట్లాడారు. ప్రజా పార్టీని అడ్డుపడవలసిన అగత్యాన్ని గూర్చి ప్రజా ఉద్యమాలను గూర్చి మాట్లాడారు. పార్టీ నిధి వసూళ్ళ సందర్భంలో ప్రజలు ఉత్సాహముగా పార్టీ పట్ల ఆదరణ చూపుచున్నారు.

సామర్లకోట విజ్ఞానసంఘపు అధ్యక్షుడుగా నిర్వహించబడుచున్న సాహిత్య వైజ్ఞానిక ప్రచారంగాలలోని 21 వ ప్రసంగంగా ఈ నెల 21 వ తేదీన, ప్రధాన వ్యక్తి శ్రీ దుర్వూరి సూర్యనారాయణశాస్త్రి 'అహల్యాపాతివ్రత్యం' పై ప్రసంగించారు.

భారత - సోవియట్ సాంస్కృతికమహాసభ

ఆంధ్రప్రతినిధులకు సూచనలు

విజయవాడ, ఫిబ్రవరి 22

భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం ఆంధ్రప్రదేశ్ సమితి కార్యాలయం వారు ఈ కింద ప్రకటన చేస్తున్నారు:

నవ్వమ భారత-సోవియట్ సాంస్కృతిక మహాసభ మార్చి నెల 12 13 14 తేదీలలో సంగారెడ్డిలోని లూధియానాలో జరుగుతుంది. ప్రదేశ్ సమితికి అనుగుణంగా ఉండి నూతన నవ్యత్వ దిశకు చెల్లించిన ప్రతి ప్రాథమిక శాఖ నుండి 25 మంది సభ్యులకొక ప్రతినిధి చొప్పున మహాసభలో పాల్గొనవచ్చు. జాతీయ సమితిసభ్యులు ప్రదేశ్ సమితి కార్యవర్గసభ్యులు ఎక్స్-అఫీషియో ప్రతినిధులవుతారు కొత్త సభ్యత్వం చేర్పించినవారు, కొత్త ప్రాథమిక శాఖల నేర్పరిచినవారు సభ్యత్వ పట్టీలను సభ్యత్వ దిశకును, అనుబంధ దిశకును వెంటనే కార్యదర్శి పేర భారత సోవియట్ సాంస్కృతిక సంఘం, ఆంధ్రప్రదేశ్ సమితి దుర్గాగృహరం, విజయవాడ - 2 అడ్రెసుకు పంపగోరుతాము.

ప్రతినిధులు లూధియానా మహాసభకు వెళ్ళదలచినవారు తమ తమ ప్రాంతాలనుండి రైల్వే టికెట్లు రిజర్వుచేయించుకోవడం అవసరం లేకపోతే ప్రయాణంలో ఇబ్బంది పడవలసివస్తుందని గమనించగోరుతాము.

ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఐపీ ఉత్తర నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో జనసంఘ అభ్యర్థి శ్రీ కె కె. నయ్యార్ గెలుపొందినట్లు ఐపీ జిల్లాకలెక్టరు ప్రకటించారు. పోటీచేసిన ముగ్గురు అభ్యర్థులలో యెక్కువ ఓట్లు వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని 6,492 ఓట్లతో ఓడించారు.

రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎం. హనుమంతరావుగారి దక్షిణ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు స్టేషన్ కన్సులేటివ్ పత్యుత్తరాలు రెండేళ్ల కాలంపాటు పని చేయుటకు కో అప్షన్ చేసుకున్నారు.

శ్రీ బ్రహ్మయ్యకు సన్మానం

హన్మాన్ జంక్షన్, ఫిబ్రవరి 22

శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారికి మొన్న కృష్ణాజిల్లా మునుగాయి గ్రామంలో శాసన సభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను సన్మానం జరిగింది శ్రీ బ్రహ్మయ్యగారికి గ్రామస్తుల తరపున శ్రీ దాసరి వెంకట సుబ్బయ్య తుండన శాలువా వస్త్రాలను బహూకరించారు.

పంచాయతీ తరపున, గ్రామస్తుల తరపున ఇంకను పెక్కు సంస్థల తరపున శ్రీ బ్రహ్మయ్యగారికి సన్మానపత్రాలు చదివారు

పలు ప్రాంతాలకుచెందిన జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరావు మాట్లాడుతూ శ్రీ బ్రహ్మయ్యగారు రైతుపెద్ద మాత్రమే కాదు పెద్దలకుకూడ పెద్ద అన్నారు

తర్వాత గొట్టిపాటి వెంకట సుబ్బయ్య శ్రీ పాటిబండ్ల రామయ్యగార్లుకూడా మాట్లాడారు.

సభానంతరం శ్రీ దాసరి వెంకటసుబ్బయ్య బ్రహ్మయ్య గౌరవార్థం విందుచేశారు.

పశువైద్యశాల శంకుస్థాపన

ఈ సందర్భంగా మొన్న ఉదయం శ్రీ బ్రహ్మయ్యగారు ఎతువైద్యశాల భవనములకు శంకుస్థాపన చేశారు. (వి. వి)

రాజమండ్రిలో హత్య

రాజమండ్రి, ఫిబ్రవరి 23

రాజమండ్రి జ్యూడిషియల్ జైలుకి విడిగా నిన్న రాత్రి జాతీయ బాలకృష్ణ అనే వ్యక్తి హత్య చేయబడ్డాడు

ఆయనకి తీసుకువెళ్ళుచు దగా బాలకృష్ణ దారిలో మరణించాడు

ఎటువ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం వరి హోలరాజు ఎటాన్ ఎస్ ఐ శ్రీ భూపాల్ సహాయంతో కేసు దర్యాప్తుచేసి వల్లు మంగన్న, వసం వెంకటరత్నం అనేవారిని కస్టడీలోకి తీసుకున్నారు వాసంపెట్టి సూర్య నారాయణ అనే మరొకవ్యక్తి పరారీలో వున్నాడట. డి.వై ఎస్.పి. శ్రీ సత్యనారాయణరెడ్డికూడా దర్యాప్తును పరిశీలిస్తున్నారు. (వి. వి.)

ఉమ్మడి అణ్వాస్త్ర పథకానికి పోలెండ్ బద్ధ వ్యతిరేకత

ఆత్మరక్షణకై సోషలిస్టు శిబిరం తగుచర్యలు తీసుకోక తప్పదని హెచ్చరిక

ఉమ్మడి అణ్వాస్త్ర బలగాయొక్క నిర్మాణం అంతర్జాతీయ పరిస్థితులను కుంగదీస్తుంది. ఆ ప్రయత్నాలను సోషలిస్టు శిబిరం చూస్తూ కూర్చుండలేదు ఆత్మరక్షణకై అది తగుచర్యలు తీసుకోవలసివస్తుంది అని పోలండ్ భావన

ఉమ్మడి అణ్వాస్త్ర బలగం ఏర్పాటు వలన కలిగే సైనిక పరిస్థితులను బట్టి మాత్రమే దాని యెడ మన వైఖరిని నిర్ణయించుకోవడంలేదు ఆ పథకంలోని రాజకీయాలను కూడా బాగా ఆలోచించాని.

శాంతి కావాలనేటట్లయితే అట్లాంటిక్ కూటమిలోని రాజ్యాలమధ్య సంబంధాలెల్లా పుటాయా? వివిధ రాజకీయ కుట్రలు బలాబలాలెల్లా వుంటాయనే దానితోనూ శేష సంబంధం లేదనుకోలేము నిరస్త్రీకరణా, ప్రచ్ఛన్నయుద్ధ శక్తులా - ఏవి విజయం పొందుతాయి?

ఉమ్మడి అణ్వాస్త్ర బలగాల నిర్మాణమూ, దాన్ ప్రభుత్వంయొక్క వాదాలు ధోరణులకు పుష్టినిస్తూ, జర్మను సేనలకు అణ్వాస్త్రాల నివ్వడమూ వలన అట్లాంటిక్ కూటమిలోని విభిన్న రాజకీయ కుట్రల బలాబలాలు మారక తప్పదు. ఉత్తర అట్లాంటిక్ కూటమిలో పశ్చిమ జర్మనీ ప్రాబల్యం పెరిగితే పశ్చిమ యూరపులోని - ముఖ్యంగా అమెరికాలోని - అభివృద్ధి నిరోధక శక్తులు విజృంభించక మానవు.

ఉమ్మడి అణ్వాస్త్రబలగం ఏర్పడుతూ చేసుకొనే ఒప్పందానికి కొన్ని హామీలను జత పరుస్తే, దాని నష్టకర లక్షణాలు తొలగుతాయని పాశ్చాత్య రాజకీయ నేతలు కొందరంటున్నారు. అది పొరపాటు

అణ్వాస్త్ర బలగాన్ని సమర్థించేవారే ఏవేవో హామీలిస్తామంటే వానికి విలువ ఏముంటుంది? 1954 లో అణ్వాస్త్రాలను తయారు చెయ్యనని హామీయిచ్చిన పశ్చిమ జర్మనీ అణ్వాయుధాలను సమకూర్చుకొంటుందేమోనని భయం వెలిబుచ్చేవారే ఉమ్మడి అణ్వాస్త్ర వాస్తవానికి హామీగా దాన్ ప్రభుత్వం స్వకీయ అణ్వాస్త్ర నిర్మాణానికి పూనుకోదని హామీయిస్తుంద బున్నారు. అమాయకుని ఏ పాట విలువవు ఉండదీ!

వదేళ్ళ క్రితం ఇచ్చిన హామీని నమ్మలేకున్నవారే, అటువంటి హామీయే ఇస్తామంటే మనం ఎందుకు నమ్మాలి? జర్మనీ స్వయంగానో, ప్రాన్సుతో కలిసో స్వంతానికి అణ్వాస్త్రాలను కూర్చుకోకుండా చేయాలంటే ఇదొక్కటే దారి అని ఉమ్మడి అణ్వాస్త్ర బలగాన్ని సమర్థించేవారు చెప్పుతున్నారు.

డిగోల్ ఆలోచన

ఫ్రాన్సు సహకారంతో జర్మనీ అణ్వాస్త్రాలను కూర్చుకోవడం అనుమానాస్పదం. ఇతరులకు, ముఖ్యంగా పశ్చిమ జర్మనీకి డిగోల్ తనతో సమాన హక్కులు నెమ్మనూ ఇవ్వడు.

పశ్చిమ జర్మనీ స్వయంగా అణ్వాస్త్రాలను కూర్చుకోగల అవకాశం వుంది సందేహం లేదు. అయితే ఉమ్మడి అణ్వాస్త్ర బలగం ఏర్పడుతే దాని అ ప్రయత్నం మానుకోవడం పొరపాటు

పైగా - ఉమ్మడి అణ్వాస్త్ర బలగాల నిర్మాణంతో పశ్చిమ జర్మనీకి ఉత్తర అట్లాంటిక్ కూటమిలో పలుకుబడి పెడుగుతుంది. దాని సహకారంతో కూటమి రాజ్యాలలోని వైరుధ్యాలను తీవ్రపరచి అణ్వాయుధాలు పూర్తిగా తన స్వంతానికే సంపాదించుకొన చూస్తుంది. ఉమ్మడి అణ్వాస్త్రబలగాల నిర్మాణంతో కూటమి రాజ్యాలమధ్య వైరుధ్యాలు తీవ్రం అవుతాయేగాని తగ్గవు.

పశ్చిమ జర్మనీ అణ్వాస్త్రాలను కూర్చుకోకుండా నిరోధించ వలసిన బాధ్యత శాంతి కాముకులందరిమీదనూ వుంది. జర్మను ఫెడరల్ రిపబ్లికు ప్రజలమీద ద్వేషంతో ఈమాట చెప్పడ లేదు.

అయితే ఒకటి మరిచి పోకూడదు తన ఇరుగు పొరుగులవద్ద తీవ్రమైన రాజకీయ అభిలాషలు ప్రకటిస్తూన్న పశ్చిమ యూరపులోని రాజ్యాలు పశ్చిమ జర్మనీ ఒక్కటే ... నిరాయుధీకరణ ప్రయత్నాలనూ, ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాలనూ ఒక పద్ధతి ప్రకారం సాగనిండా చేస్తున్నదీ అదే. తన దురాశలను సాధించేందుకు అట్లాంటిక్ కూటమినంతనూ వినియోగించుకోవాలని బాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తూంది.

జర్మనీ గురించి మర్షణ వచ్చిందంటే అది వార్సాసంధి రాజ్యాలకూ, అట్లాంటిక్ కూటమికి మధ్య సర్దుబాటు దారితీస్తుందని మరిచిపోకూడదు. ఆ సర్దుబాటు ప్రమాదానికి దారి నష్టకరంగా తయారవుతుంది.

ఉమ్మడి అణ్వాస్త్రబలగం నిర్మాణాన్ని బలపరిచే వారంతా తాము తెచ్చుకొన్న ఈ రభసను కాస్త స్థిమితంగా ఆలోచించుకోవడం మంచిది. బాన్ ప్రభుత్వానికి పశ్చిమార్థాలలోనే వ్యతిరేకత వచ్చింది తొందరపడి ఇంత వరకూ ఏ నిర్ణయమూ చెయ్యలేదు. అదీ మంచిదే.

ఉమ్మడి అణ్వాస్త్రబలగం ఆలోచనను వదులుకొంటే ప్రమంద ప్రశాంతపడిస్తాయి కొంచెం మిగిలిదన్నదానికది చిన్నాం, అది జరిగితే అనేక అంతర్జాతీయ సమస్యలమీద ప్రాస్థితిక రాజ్యాల మధ్య విస్తృత మయిన చర్చలకు మార్గం ఏర్పడుతుంది.

ఉమ్మడి అణ్వాస్త్ర బలగం సమస్యకు సంబంధించిన పరిణామం పోలిష్ ప్రజల శక్తితో గమనిస్తున్నారు.

పశ్చిమ జర్మనీ అణ్వాస్త్రాలను కూర్చుకోకుండా నిరోధించ వలసిన బాధ్యత శాంతి కాముకులందరిమీదనూ వుంది. జర్మను ఫెడరల్ రిపబ్లికు ప్రజలమీద ద్వేషంతో ఈమాట చెప్పడ లేదు.

అయితే ఒకటి మరిచి పోకూడదు తన ఇరుగు పొరుగులవద్ద తీవ్రమైన రాజకీయ అభిలాషలు ప్రకటిస్తూన్న పశ్చిమ యూరపులోని రాజ్యాలు పశ్చిమ జర్మనీ ఒక్కటే ... నిరాయుధీకరణ ప్రయత్నాలనూ, ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాలనూ ఒక పద్ధతి ప్రకారం సాగనిండా చేస్తున్నదీ అదే. తన దురాశలను సాధించేందుకు అట్లాంటిక్ కూటమినంతనూ వినియోగించుకోవాలని బాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తూంది.

జర్మనీ గురించి మర్షణ వచ్చిందంటే అది వార్సాసంధి రాజ్యాలకూ, అట్లాంటిక్ కూటమికి మధ్య సర్దుబాటు దారితీస్తుందని మరిచిపోకూడదు. ఆ సర్దుబాటు ప్రమాదానికి దారి నష్టకరంగా తయారవుతుంది.

ఉమ్మడి అణ్వాస్త్రబలగం నిర్మాణాన్ని బలపరిచే వారంతా తాము తెచ్చుకొన్న ఈ

మిజుస్లాక్వియాత్కోవ్‌స్కి

రభసను కాస్త స్థిమితంగా ఆలోచించుకోవడం మంచిది. బాన్ ప్రభుత్వానికి పశ్చిమార్థాలలోనే వ్యతిరేకత వచ్చింది తొందరపడి ఇంత వరకూ ఏ నిర్ణయమూ చెయ్యలేదు. అదీ మంచిదే.

ఉమ్మడి అణ్వాస్త్రబలగం ఆలోచనను వదులుకొంటే ప్రమంద ప్

ప్రభుత్వ దుర్బల విధానాలకు రాష్ట్రపతి ప్రసంగం తార్కాణం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీదాజీ తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

"దుర్బల విదేశాంగ విధానానికి, అసమర్థ దేశీయవిధానానికి రాష్ట్రపతి ప్రసంగం తార్కాణమని లోకసభలో రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హోమీదాజీ విమర్శించారు

శ్రీ శాస్త్రి ప్రధాని అయిన తరువాత 8 నెలలలో దేశం సోషలిజం వైపు వెళుతున్నదనే ఊహ మాత్రపు మాదనగా ఏ ఒక్క చర్య తీసుకోలేదని అన్నారు.

ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని శ్రీ హోమీదాజీ తన ప్రసంగంలో తూర్పార బట్టారు. దేశంలో రాజకీయసంక్షోభం పెరగటం అన్నిటికంటే పెద్ద ప్రమాదమని హెచ్చరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు,

రానురాను మితవాదం వైపు ప్రభుత్వం మొగ్గు కన్పిస్తున్నది. ఆహార పంపిణీగానీ లేదా ధరల పెరుగుదలే ఆపనియింది. ప్రణాళికలేగానీ లేదా భాషా సమస్యగానీయంది ఏ సమస్యయినాసరే గందరగోళం. ప్రభుత్వంచేత గానితనం, అసమర్థత అడుగడుగునా స్పష్టమవుతూంది.

నిర్ణయంలేకుండా కాలంగడపడం, మితవాద అభివృద్ధి నిరోధకుల మెప్పుపొంది రాజీ పడాలనే ధోరణి ఏ సమస్య చూసినా ప్రభుత్వ విధానంలో కన్పిస్తున్నది.

15 సంవత్సరాల కాంగ్రెస్ పాలన పుణ్యమా అని ప్రజాధనికి కరువు మాత్రం ప్రాప్తించింది.

అత్యంత ప్రమాదకరమయిన, గడపవలసిన దశాబ్దం ఇంకా మనముందు వుంది. ఆ దశాబ్దం ఇప్పుడే ప్రారంభం అయింది. ఈ దశాబ్దంలో ముందుకు పోగలదానికి ధైర్యం, సాహసం, సమగ్ర దృక్పథం కావాలి. కేంద్ర ప్రభుత్వం బలహీనపడితే దేశానికి కీడుతప్పదు.

నాణ్యత ప్రణాళిక ఎంత వుండాలనే విషయంలో వాగ్వివాదానికి దిగటం. అనుచితం ప్రధాన మంత్రి, కృష్ణమాదారి సరసన ఉన్నప్పుడు ఒక మాట అంటారు. ఆశోక్ మెహతా దగ్గరవుంటే మరొకటి అంటారు. కామరాజ్ ప్రక్కనవుంటే ఇ కొకరకంగా అంటారు. ప్రధాని ఎవరో ఒకరు ముందుకు తోసుకపోవల్సినస్థితిలో వున్నట్లు కల్పిస్తున్నది. ప్రధానిగా ఆయనంత ఆయనముందుకు తోయకుండా కదిలితేకుంచిదే. లేకపోతే ఆయనను బయటికి తోయటం కాయం.

దేశంలోని రాజకీయ నాయకత్వంలో దివాళా కోరుతనం పెచ్చు పెరిగింది. స్థానిక 'ప్రభువుల' రోజు రోజుకు బలపడుతున్నారు. కేంద్రం బలహీనపడి, ముఖ్యమంత్రులు మాత్రం పెరుగుతున్నాయి.

పరిస్థితి చేజారిపోకముందే కాంగ్రెస్ వాదులు ప్రమాదాన్ని గుర్తించటం అవసరం.

భాషా సమస్యను హోంమంత్రి నందా శాంతిభద్రతల సమస్య అన్నట్లు మాట్లాడారు. ఆయన ప్రసంగం చూస్తే అలా వుంది. భాషాసమస్య శాంతిభద్రతల సమస్య కాదు. మంత్రులకు తెలియకుండా పర్యాగ్యాలర్లు ఎలా తారీ అయ్యాయి? దాగు చేయరాని స్థితికి భాషాసమస్యను ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇప్పుడా ఊబిలో మంచి ప్రభుత్వం బయటికి లాగలేకపోతున్నది.

పోలిస్తు గమ్యసాధన అనే లక్ష్యం అసలు ప్రభుత్వానికిఉన్నట్లులేదు. రోజురోజుకు దేశంలో విదేశీ పెట్టుబడులు పెరుగుతున్నాయి పెట్టుబడిదార్ల లాభాపేక్షకు గురయి వినిమయార్థ యవసాయపనలు పడుతున్నారు. ప్రజలకనీస వినిమయ శక్తిని కాపాడటం ప్రభుత్వ కనీస కర్తవ్యమని ఆర్థిక పరిశీలనలో వెల్లడయ్యింది.

దేశంలో విదేశ పెట్టుబడులు పెరగటం మూలంగా మన కున్న విదేశీ ద్రవ్యమారక ఇబ్బందులు తీరవు పైగా మన దేశంలో పాంతేతిక పరిజ్ఞానం పెంగడు దేశంలోని అనేక పంస్థలు పెద్ద పెద్ద మొత్తాలను అక్రమంగా ఆర్జించు తున్నాయి.

ఇటీవల ప్రధానమంత్రి బ్రిటన్ సందర్శించి వచ్చారు ఆయన వినయం. నిరాడంబర తద్వారా అందర్నీ ఆకర్షించినా, ఐదాపెట్టుబడి దార్లను చూసేసరికి ఆయన నోరుమెదవ లేక పోయారు

ప్రభుత్వం మెల్లగా మితవాదంవైపు మొగులోంచి దురాహార్ మహాసభలో పోషిస్తు లక్ష్యం అన్నమాటను ఉచ్చరించిన వాడుడు లేరు.

కైరాన్ హత్య దురదృష్టకర ఘటన కైరాన్ పోయినా 'కైరానిజ' ఇంకా వుంది. అదే ఇ కా కొనసాగితే ప్రజాస్వామ్యానికి సమాధి తప్పదు.

కైరాన్ కుమారులు తన తండ్రి పదవీ కాలంలో గడించిన ఆస్తులనువదులుకుంటామని అన్నట్లు వార్తలు వచ్చాయి. రాజీనామాలు. ఇటువంటి ప్రకటనలు ఎవరినీ సంతృప్తిపరచ జాలవు అక్రమంగా ఎవరు ఆర్జించినా ఆ ప్రతిపైసా తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేరాలి. కైరాన్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవాలి.

కేరళ ఎన్నికల నిధికి కృష్ణా జిల్లా నుంచి రు. 1000 ల విరాళం

విజయవాడ, ఫిబ్రవరి 23

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి తరపున కేరళ కమ్యూనిస్టుసమితి ఎన్నికల నిధికి నేడు టి. ఎమ్ ఓ ద్వారా రు 1000/- పంపించారు.

ఈనేళ ప పిన విరాళాల వివరాలు యిలా: కంకిపాడుబ్లాక్ కమ్యూనిస్టు కమిటీ రు 200/-, దివి తాలూకా కమ్యూనిస్టు సమితి రు 200/-, గుడివాడతాలూకా కమ్యూనిస్టుసమితి రు200/- గన్నవరం తాలూకా కమ్యూనిస్టు సమితి రు 200 లు పైలవరం కమ్యూనిస్టు కమిటీ రు 100 లు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి ఆఫీసు రు 100 ఎన్నికల నిధికి పంపారు.

కామన్స్ సభలో భారత రక్షణ సమస్య ప్రస్తావన

లండన్, ఫిబ్రవరి 23

భారతదేశానికి బయటనుంచి ప్రమాదం వచ్చినదికే బ్రిటను తప్పక అన్ని విధాల ఆదుకొంటుందని బ్రిటిషు ప్రధాని విల్సన్ నేడు కామన్స్‌సభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రకటించారు.

భారతదేశంపై దాడి జరిగితే, బ్రిటను బాధ్యత నిర్దయంగా నిమిత్తంలేకుండా సైనిక, ఆర్థిక సహాయం అందచేయడానికి సిద్ధపడుతుందా అని కన్సర్వేటివ్ సభ్యురాలడు ప్రశ్నించగా, బాధ్య సూత్రాలకు అనుగుణమైన పద్ధతిలో భారతదేశానికి అన్నివిధాల సహాయం చేస్తామని ప్రధాని విల్సన్ సమాధాన మిచ్చారు.

లోగడ భారతదేశంపై చైనా దాడిప్రారంభమైనప్పుడు, కన్సర్వేటివ్ ప్రభుత్వం సహాయం అందించడంలో తాత్సర్యం ప్రదర్శించలేదా అని లేబరు సభ్యుడు ప్రశ్నించగా, అది చరిత్రగతమని విల్సన్ సమాధాన మిచ్చారు.

భారతదేశం, కామన్వెల్త్ వలసమైనంత మాత్రాన మంచి చెడ్డలు ఆలోచించకుండా అన్ని సందర్భాలలోను ఆ దేశానికి వత్తాసునా నిలుస్తామని మీరు హామీ యివ్వడం కాదుగదా అని మాజీప్రధాని సర్ డగ్లస్ హోమ్ ప్రశ్నించగా ఆలాంటి హామీ యివ్వడం లేదని విల్సన్ సమాధాన మిచ్చారు. విల్సన్ ఈ సందర్భంలో మలేషియాను ప్రస్తావించారు.

"మలేషియాతో మ వం సంధికుదుర్చుకున్నాం" అని సర్ అలెక్ డగ్లస్‌హోమ్ పేర్కొన్నారు.

శాసనమండలిలో బడ్జెట్ ప్రతిపాదన

హైదరాబాద్, ఫిబ్రవరి 24

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి రాష్ట్ర శాసన మండలిలో బడ్జెటును ప్రవేశపెట్టారు.

బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత శాసన మండలి సమావేశం మార్చి 2 వ తేదీకి వాయిదాపడింది. తిరిగి సమావేశం ప్రారంభమైన తరువాత బడ్జెట్ పై వాడగు రోజులపాటు చర్చ జరుగుతుంది.

మగ్గం వ్యాఖ్య

అదనంగా కొత్తపన్నులు విధించే నిర్దిష్ట ప్రతిపాదనలు ప్రభుత్వం చేయకపోయినా ముఖ్యంగా అమ్మకం పన్నుపై సర్‌ఛార్జీవంటి పరోక్షపు పన్నులు విధించే ప్రయత్నం కనిపిస్తున్నదని శాసన మండలిలో ప్రతిపక్ష నాయకులు శ్రీ మగ్గం మొహియుద్దీన్ రాష్ట్ర బడ్జెట్ పై వ్యాఖ్యానించారు.

బడ్జెట్‌కోసాలు అదనపు పన్నుల ప్రతిపాదనలు చేయకపోవటం ముఖ్యంగా పరోక్షపు పన్నుల వంటిపన్నులను తర్వాత విధించటం అనేది ఎప్పుడూ ఈ ప్రభుత్వం అనుసరించే తాంత్రిక పద్ధతని శ్రీ మగ్గం విమర్శించారు.

పరోక్షపు పన్నులు తగ్గించటం నేటి తక్షణావసరమని, అయితే అవే తన బడ్జెట్‌లో పుగ్గమని అన్నారు.

ఆహార కొరతకు తను తప్ప ప్రతి ఒక్కరూ కారణమని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తున్నదని అన్నారు.

బడ్జెట్‌లో ఏర్పడినలోటు 6.70 కోట్లరూపాయలను అమ్మకం పన్నువంటి పరోక్షపన్నుల ద్వారాను, ఇతరత్రాను రాబట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు బడ్జెట్ పై అర్థికమంత్రి చేసిన ప్రసంగం సూచిస్తున్నదని అన్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి వ్యాఖ్య

శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ పి. శ్రీరామమూర్తి బడ్జెట్ పై వ్యాఖ్యానిస్తు స్కూలర్ ఫీస్ రేటాయింపులో పెంపుదల గోదరిస్తున్న దనీ, వాస్తవానికి ఇదిగతంలోప్రతిపాదనలనుగా పొందిందడంలో ఉన్నపొరపాట్లను సవరించుకున్న మూలంగా కనిపిస్తున్న పెంపుదలేనని అన్నారు.

స్కూలర్ ఫీస్సులను మంజూరు చేయడానికి ఆదాయంవ రిమితిని హెచ్చించినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. హెచ్.యస్ యల్.సి. యస్ యస్.యల్ సి. విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్పులు మంజూరు చేసే ప్రతిపాదన ఉన్నందుకు హర్షించారు.

విద్యా ప్రమాణాలనుమెరుగుపరచే పథకాలు క్రింద పాఠశాలలకు ప్రోత్సాహం కల్పించడంతోపాటు, బోనస్ రూపంలో ప్రత్యేకంగా ప్రోత్సాహం కల్పించాలని. ఉపాధ్యాయులకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు మంజూరుచేసేందుకు వీలు కల్పించాలనీ అన్నారు.

61 నుండి రాష్ట్ర రెవిన్యూ ఆదాయం 90 శాతం పెరిగితే, విద్యకు కేటాయింపు 75 శాతం మాత్రమే పెరిగిందన్నారు.

ఎస్. జి. వో. ల వేతనాల నిర్ణయానికి నియమించే కమిషన్ ఏకవ్యక్తి కమిషన్‌గా వుండరాదని అన్నారు తన కమిషన్ విధానం ఎప్పుడు జరుగుతుందో నిర్దిష్టంగా పేర్కొననందుకు విచారం ప్రకటించారు.

శ్రీ రాఘవాచారి వ్యాఖ్య

డిమాక్రాటిక్ నాయకుడు శ్రీ రాఘవాచారి వ్యాఖ్యానిస్తూ ప్రభుత్వ అస్పష్ట విపరీతంగా ఏరిగి పోతున్నాయన్నారు. బడ్జెట్ ప్రసంగంలోనే నేటికి విద్యకు స్థానం కలిగిందన్నారు.

నాగార్జున సాగర్‌వద్ద ఇంజనీరింగ్ కళాశాల, నిజామాబాద్‌వద్ద వైద్యకళాశాల నెలకొల్పడానికి సంబంధించిన ప్రతిపాదనలకు హర్షం ప్రకటించారు.

నాగార్జునసాగర్‌వద్ద ఏర్పాటుచేసే ఇంజనీరింగ్ కళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగాయండారు.

విద్యాప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయులకు ప్రోత్సాహం కల్పించాలన్నారు.

పశ్చిమ జర్మనీతో ఈజిప్టు సంబంధాలు

చెడిపో కోరడం లేదని ఉల్‌బ్రిక్ట్ ప్రకటన

కైరో ఫిబ్రవరి 24

తూర్పు పశ్చిమ జర్మనీలమధ్య సంబంధాలనుగురించి ప్రవక్తి చెప్పి కైరోలో విలేకరులు నేను ఇబ్బంది పెట్టదలచలేదని ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో అధికారికత్యా పర్యటించదవచ్చిన జర్మన్ డెమ్మాక్రటిక్ రిపబ్లికు (తూర్పు జర్మనీ) అధ్యక్షుడు ఉల్బ్రిక్ట్ అల్ అహ్రమ్ విలేకరులతో నేడు అన్నారు

పశ్చిమ జర్మనీతో సంబంధాలు తెగతెంపు చేసుకోవాలనేదని ఈజిప్టును తాము కోరబోవడంలేదని, జర్మను రాజ్యాలు రెంటిలో ఒకదానిని సమర్థించమని కోరడం లేదనీ ఆయన అన్నారు

పైగా పశ్చిమజర్మనీ ప్రజలకు ఈజిప్టు ప్రజలకూ మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు బలపడాలని కోరుతున్నామన్నారు

ఇజ్రాయిలుకు పశ్చిమజర్మనీ అయుధాలు సంపదానికి కలిసిఅణ్వస్త్రాలనువిర్మించేందుకూ సన్నాహాలు కూడా చేస్తున్నారనీ ఆ దర్యలను తూర్పుజర్మనీ ఖండిస్తున్నదనీ చెప్పారు

ఈజిప్టుకు పశ్చిమ జర్మనీ సహాయం నిలుపుదల

బాన్, ఫిబ్రవరి 24

తూర్పుజర్మనీ అధ్యక్షుడు హెర్ వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ ఈజిప్టులో పర్యటించడానికి వెళ్ళిన కారణంగా పశ్చిమజర్మనీ మంత్రివర్గ నేడు ఈజిప్టుకు తాను ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని నిలిపివేయ నిశ్చయించింది.

అయితే ఆయన పర్యటన ముగిసే వరకూ ఏ రాజకీయ చర్య తీసుకోవాలో నిర్ణయం వాయిదా వేయదలదారని పశ్చిమజర్మనీ ప్రభుత్వాధికారి ఒకరు పత్రికావిలేకరుల సభలో చెప్పారు.

కాయిరోలోనూ పశ్చిమ జర్మనీ సంబంధాలు చెడడంచేత ఆ దేశానికి స్తున్న సైనిక ఆర్థిక సహాయంమీద కూడా మంత్రి వర్గం నిర్ణయం తీసుకొన్నదనీ, ప్రస్తుతానికి ఆ నిర్ణయం గుప్తంగా వుంచబడిందనీ ఆ అధికారి చెప్పారు.

కాయిరోలో తూర్పు జర్మనీ రాయబార కార్యాలయం వుండేది టాన్జానియా తో కలిసి ఐక్య రిపబ్లిక్ ఏర్పడిన పైన కాయిరోలోని రాయబార కార్యాలయం గాక కాన్సులేట్ కార్యాలయం మాత్రమే తెరవడానికి ఒప్పుకొన్నారు అది కూడా పశ్చిమజర్మనీకి ఒప్పుదల కాలేదు. సోవియట్ యూనియన్‌గాక మరే ఇతర దేశం తూర్పు జర్మనీతో ఏ విధమయిన రాజకీయ సంబంధాలు పెట్టుకొన్నా వారితో తాను రాజకీయ సంబంధాలు పెట్టుకొన బోనని పశ్చిమ జర్మనీ నిశ్చయించింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ నష్టపడలేదు

టి. టి. కె. ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

పంజాబ్ నేషనల్ బ్యాంక్ పెట్టుబడుల నష్టం జరిగిందని వచ్చిన ఆరోపణలు నిరాధారాలని తేలిపోయాయని భారత రిజర్వు బ్యాంక్ అధికారులుగురించినంతృప్తిచెందిందనీ కేంద్ర ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాదారి రాజ్యసభలో అన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కై రెక్టర్‌లమీద వచ్చిన ఆరోపణలు గురించి శ్రీ అబ్దుల్ మనీ ప్రశ్నించగా, ఆరోపణలన్నీ భారత రిజర్వు బ్యాంకు దర్యాప్తు జరిపి పెట్టుబడులకు మేలొంటాయి నష్టం కలుగలేదని ప్రకటించిందని ఆర్థికమంత్రిత్వశాఖ మంత్రి వి. ఆర్ గగన్ అన్నారు. తగిన విచారణ లేకుండా బ్యాంక్ వ్యవహారాలను వెల్లడించకూడదని ఆయన అన్నారు.

ఆరుళ్ళ గ్రామంలో కొట్లాట

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 24

ఇక్కడకు 7 మైళ్ళ దూరంలోని ఆరుళ్ళ గ్రామంలో గత వారంనాడు కొట్లాట జరిగింది ఈ సందర్భంలో ఉభయపక్షాలకు చెందిన 15 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టు అయిన వారిని, ఒక్కొక్కరికి రూ. 500 ల జామీనుపై పెకంయిక్లాను మేజస్ట్రేట్ నిన్న విడుదల చేశారు.

పెంటపాడులో జూనియర్ అరెస్టు

ఇక్కడకు రెండు మైళ్ళదూరంలోని పెంటపాడు గ్రామంలో గత రాత్రి పేకాట ఆడుతున్న అయిదుగురు జూనియర్లను పోలీసులు అరెస్టు చేశారు. (పి. పి.)

ప్రాంతీయ భాషల్లో కేంద్ర సర్వీస్ పరీక్షలు

కాంగ్రెసు కేంద్ర కార్యవర్గం సిఫారసు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

అఖిలభారత పబ్లిక్ సర్వీస్ పరీక్షలను హిందీ, ఇంగ్లీషు భాషలతో పాటు ప్రధానమైన ప్రాంతీయ భాష లన్నిటిలోను సాధ్యమైనంత త్వరలో నిర్వహించాలని ప్రభుత్వానికి నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సిఫారసు చేసింది.

ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ ప్రశ్నా పత్రాలను గ్రాహ్యేందుకు ఈ పై భాషలలో ఏదో ఒక భాషను ఎంచుకొని అవకాశ నారికే వదలి పెట్టాలని సూచించారు.

గత మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం నేటితో ముగిసింది.

నేటి సమావేశంలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అధికార భాషా సమస్యపై ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఇంగ్లీషును సహ అధికార భాషగా కొనసాగించే విషయమైతే నెహ్రూ హామీలకు భంగం రూపం కల్పించేందుకు, అధికారభాషా చట్టానికి సవరణలు ప్రతిపాదించే సూచనలతోపాటు ఇతర సూచనలను కూడా పరిశీలి దవలసిందని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చింది

భాషాసమస్యపై నెహ్రూ హామీలకు కట్టుబడి ఉండాలనే విషయమైతే వర్కింగ్ కమిటీ తన దృఢ సంకల్పాన్ని తీర్మానంలో పునరుద్ఘాటించింది

త్రిభాషా సూత్రాన్ని కొన్ని రాష్ట్రాలు అమలు చేయక పోవడంపై తన విచారాన్ని వ్యక్తపరచింది.

జాతీయ సమైక్యతా సమావేశంలోను, దేశ మంతటాను అంగీకరించిన త్రిభాషా సూత్ర విధానాన్ని అన్ని రాష్ట్రాలు కట్టుదిట్టంగా వెంటనే అమలు పరచాలని, అందుకు చర్యలు తీసుకోవాలని కోరింది.

సమావేశానంతరం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మనియన్ విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ భాషా సమస్యపై చేసిన తీర్మానం ఏకగ్రీవంగా చేయబడిందని తెలిపారు.

అఖిలభారత సర్వీసులకు నిర్వహించే పరీక్షలలో భాషాపరమయిన వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానంలో పరీక్షల క్వాలిటీ, మోడరేషన్ ప్రమాణాలను సక్రమంగా పరిశీలించడం, ఇతర విషయాలు. పాయుర బలగాల రిక్రూటింగ్ మినహా ఇతర సర్వీసులలో రాష్ట్రాలకు సమాన్లో వాటా ఇవ్వడం విషయములోనూ అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. హిందీకి రాజ్యాంగంలో విధించిన ప్రధాన ప్రాంతీయ భాషల పురోభివృద్ధికి ప్రభుత్వం తగినంత కృషి చేయలేదని ఈ తీర్మానం స్పష్టీకరించింది.

అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో హిందీని తిరిగి ప్రాంతీయ భాషలన్నింటిని అభివృద్ధి చేయడానికి ఇతోధికంగా శ్రద్ధ తీసుకోవాలని ఈ తీర్మానం కోరింది.

జాతీయ భాషను పూర్తిగా అభివృద్ధిచేయాలన్న లక్ష్యాన్ని సాధించవలసిన సభనమాజ నిర్మాణానికి మనం చేపట్టిన లక్ష్యాన్ని ముందుకు కొనిపోలేమని ఈ తీర్మానం స్పష్టీకరించింది.

అధికార భాషా చట్టంలోని ప్రధాన భాగాన్ని ఈ తీర్మానం ఉటంకిస్తూ దీనితోపాటు ఈ హామీల ననుసరించి ప్రతి రాష్ట్రానికి తన స్వీయపరిపాలనా వ్యవహారాల్లో ఇంగ్లీషును గానీ, హిందీనిగానీ తనకు ఇష్టమయిన ప్రాంతీయ భాషనుగాని ఉపయోగించుకొనేందుకు పూర్తిస్వేచ్ఛ వుండాలని స్పష్టపరిచింది.

భాషాసామ్రాజ్యాలను మినహాయించి ఇతర అంతర్రాష్ట్రీయ వ్యవహారాలకు హిందీనిగాని ఇంగ్లీషునుగానీ ఉపయోగించుకొనాలనిహా దీని ఉపయోగించే సమయంలో ఇంగ్లీషు అనువాదాన్ని కూడా జతచేర్చాలని పేర్కొన్నది.

కేంద్ర ప్రభుత్వంలో వ్యవహారాలకు హిందీయేతర రాష్ట్రాలు ఇంగ్లీషునుఉపయోగించుకోవడంలో స్వేచ్ఛవుండాలి

కేంద్రస్థాయిలో ప్రభుత్వవ్యవహారాలకు ఇంగ్లీషునువహాభాషగాకొనసాగించాలి రాష్ట్రాలు అంగీకారంలేనిదే ఈ ఏర్పాట్ల విషయంలో మార్పు ఉండరాదనికూడా ఈ తీర్మానం పేర్కొన్నది.

అల్లర్ల ఖండన

హిందీవ్యతిరేక ఆందోళన సందర్భంలో మద్రాసులోనూ, తదితర రాష్ట్రాలలోనుజరిగిన అల్లర్లనుఖండిస్తూ ఈసాంప్రదాయాలనుపట్టుబట్టి ఖండించాలని మరొక ప్రత్యేక తీర్మానంలో కోరింది.

ఈ హింసా చర్యలు ఏ రూపంలోవున్నా వాటిని ప్రతిపక్షాలు, పాలన రాజకీయపార్టీ లన్నిటికీ సా ఘిక సేవాసంస్థలకూ విజ్ఞప్తి చేసింది.

ఇలాంటి అల్లరులూ, దౌర్జన్య కాండ ఏ కారణంచేత జరిగినా వాటిని తీవ్రంగా ఖండించేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

'వర్కింగ్ కమిటీ తీర్మానం సంతృప్తికరం'

భక్తవత్సలం వ్యాఖ్య

న్యూఢిల్లీ ఫిబ్రవరి 24

భాషా సమస్యపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం సంతృప్తికరంగా ఉన్నదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం పేర్కొన్నారు

ఇంగ్లీషును సహాభాషగా కొనసాగించాలన్న సమస్యపై వచ్చిన విభిన్నాభిప్రాయాలకు రాజీ మార్గంగా కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా రూపొందించిన తీర్మానం ఉన్నదని కాంగ్రెస్ వరాలు భావిస్తున్నాయి ఈతీర్మానాన్ని ముఖ్యమంత్రుల సమావేశ ధృవీకరించింది.

భాషా సమస్యను ఇంగ్లీషుహిందీ భాషలకు మధ్య పోరాటంగా ప్రారంభంలో కొంత మంది సభ్యులు చిత్రించినప్పటికీ హిందీతో పాటు ఇతర ప్రాంతీయ భాషల పురోభివృద్ధికి అవకాశాలు కల్పించవలసిన అవశ్యకత గురించి ఈ తీర్మానం నొక్కి చెప్పింది ప్రధానంగా ఈ లక్ష్యసాధనకే అఖిలభారత సర్వీసులకు నిర్వహించే పోటీ పరీక్షలను ప్రాంతీయ భాషలలో నిర్వహించాలని ప్రతిపాదించింది. హిందీతోపాటు ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందితే హిందీయేతర రాష్ట్రాలలో ఇంగ్లీషుపై ఆధారపడే పరిస్థితి క్రమంగా తొలగిపోతుందని కాంగ్రెస్ వర్గాలవారు భావిస్తున్నారు.

కోటా పద్ధతి పై సభ్యుల్లో అనుమానాలు

కేంద్ర సర్వీసుల్లో రాష్ట్రాలకు కోటా పద్ధతి ప్రవేశపెట్టాలన్న వర్కింగ్ కమిటీ తీర్మానానికి ప్రారంభంలో సభ్యుల నుండి ఇంగ్లీషు సమ్ముఖంగా ఉన్నప్పటికీ. కేంద్ర పరిపాలన దృష్ట్యా ఈ పద్ధతి ఎంతవరకు సాధ్యమౌతుందని నేటి సమావేశంలో తీవ్రమైన అనుమానాలు వెలిబుచ్చారు.

ప్రాంతీయ భాషలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలాడి కేంద్ర సర్వీసుకు అర్హత సంపాదించుకున్న వ్యక్తి ఒకటిరెండు సంవత్సరాలకాలంలో హిందీలో అవసరమైన పరిజ్ఞానం సంపాదించడం కష్టసాధ్యమే గాదని కొంతమంది సభ్యులు భావిస్తున్నారు.

భక్తవత్సలం వ్యాఖ్య

భాషా సమస్యపై కాంగ్రెసు కమిటీ తీర్మానం, ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలు సంతృప్తికరంగా వున్నాయి ని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం చెప్పారు.

నేటి సమావేశం దర్శనను గురించి ఆయన వ్యాఖ్యానిస్తూ ఇది ఇరువు ఎక్కువకు చెందిన అతివాదులను సంతృప్తి పరచగలదా అన్నది అనుమానాస్పదమన్నారు అతివాదులు సంతృప్తి పడడం కష్టమనికూడా అన్నారు.

హిందీ బలవంతంగా దుద్దుపడకుండా, మా ప్రజలకు ఏవిధంగానూ నష్టం కలగకుండానూ మేం చూస్తాము' అని ఆయన అన్నారు.

రాజాజీ వ్యాఖ్య

భాషాసమస్యపై ఢిల్లీలోని కాంగ్రెస్‌మంత్రివర్గం డిక్టేట్ చేసిన దానికంటే విసమెత్తు మార్పేమీ ఈ తీర్మానంలో లేదని శ్రీ రాజాజీ నేడు కాలికట్‌లో వ్యాఖ్య నిందారు.

ద్విభాషా పథకం అదరణలో సాధ్యం కాదన్న విషయంపై ఇంతవరకూ ఎవరూ పట్టించుకోలేదని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలకు కోటా పద్ధతిని నిర్ణయించడం ద్వారా, ఇంగ్లీషు స్థానంలో హిందీని అమలుపరిచడానికి అత్యంతరీతిలో శ్రమించడం చేయగలమని వారు భావిస్తున్నారని ఆయన అన్నారు.

హిందీయేతర రాష్ట్రాల ప్రజలకు కేంద్ర సర్వీసులలో రిక్రూటుమెంటు విషయంలో నష్ట కలగడమే గాకుండా వారి గౌరవం, ప్రతిష్ఠ, పలుకుబడి కూడా దెబ్బతింటాయని ఈ దర్శలలో దీని నెవరూ పట్టించుకోన్నట్లు లేదని ఆయన అన్నారు.

సూడాన్‌లో మితవాద పక్షం మంత్రివర్గం

అతివాదపక్షాలుచేరనిరాకరణ

ఖార్టూమ్, ఫిబ్రవరి 24

సూడాన్ నూతన ప్రధాని సెర్ఎల్ ఖాతిమ్ ఖలీఫా నేడు తమ మంత్రులు పదిమందితో ప్రమాణస్వీకారం చేశారు. విన్ననే మితవాద పక్షులకిక సంఖ్యలోగల అయిన ప్రభుత్వం ఏర్పడింది.

నూతన మంత్రివర్గంలో తీవ్రవాదులకు నాలుగుస్థానాలు అప్పజెప్పుతారు. వాని లో మూడు పీపుల్స్ డెమ్మాక్రటిక్‌పార్టీకి, ఒకటి కమ్యూనిస్టులకు అన్నారు.

కాని, ఆ పార్టీలు విరాకరించాయి తర్వాత దేశంలో పెద్దపెద్ద ప్రదర్శనలు జరిగాయి పోలీసులు కలుగచేసుకొన్నట్లు వార్తలు వచ్చాయి.

ఇంతకుపూర్వం అతివాదుల ప్రాబల్యంగల ప్రభుత్వం వుండేది. దానిలోని సభ్యులనే మరల నియమిస్తున్నారు.

మితవాద పార్టీలయిన ఉమ్మా 'నేషనల్' యూనిటీ (అఖండస్థ), పదరన్ ప్రజలకు చెరియూడూ, ముస్లిం సోదర సంఘాలనికొకటి మంత్రివర్గంలో స్థానాలిచ్చారు.

జనరల్ ఇబ్రహీం దాహుచ్ పై నిక సరిపోలనను రద్దుచేసిన అక్టోబరునెల విప్లవ యొక్క మూల సూత్రాలను వదలి వెడుతున్నారని మితవాద పార్టీలు నిందరించడం పరితంగా గురువారంనాడుఖలీఫా తనసాతమంత్రివర్గాన్ని రద్దుచేసి కొత్త మంత్రివర్గాన్ని నిన్న ఏర్పరచారు

ఏప్రిల్ 21 న సూడాన్‌లో జనరల్ ఎన్నికలు జరగనున్నాయి

అసమ్మతి ప్రదర్శనలు

ఖార్టూమ్ ఫిబ్రవరి 23

సూడాన్‌లో ప్రధాని ఖాతిమ్‌ఖలీఫా ఏర్పాటుచేసిన కొత్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా అతివాద పక్షాలు పెద్ద యెత్తున ప్రజా ప్రదర్శనలు జరుపుతున్నవి.

ఈ ప్రదర్శనలను చెదరగొట్టడానికి పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు.

చెందిన అతివాదులను సంతృప్తి పరచగలదా అన్నది అనుమానాస్పదమన్నారు అతివాదులు సంతృప్తి పడడం కష్టమనికూడా అన్నారు.

హిందీ బలవంతంగా దుద్దుపడకుండా, మా ప్రజలకు ఏవిధంగానూ నష్టం కలగకుండానూ మేం చూస్తాము' అని ఆయన అన్నారు.

రాజాజీ వ్యాఖ్య

భాషాసమస్యపై ఢిల్లీలోని కాంగ్రెస్‌మంత్రివర్గం డిక్టేట్ చేసిన దానికంటే విసమెత్తు మార్పేమీ ఈ తీర్మానంలో లేదని శ్రీ రాజాజీ నేడు కాలికట్‌లో వ్యాఖ్య నిందారు.

ద్విభాషా పథకం అదరణలో సాధ్యం కాదన్న విషయంపై ఇంతవరకూ ఎవరూ పట్టించుకోలేదని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలకు కోటా పద్ధతిని నిర్ణయించడం ద్వారా, ఇంగ్లీషు స్థానంలో హిందీని అమలుపరిచడానికి అత్యంతరీతిలో శ్రమించడం చేయగలమని వారు భావిస్తున్నారని ఆయన అన్నారు.

హి

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్థానికవారి కొంగు మాత్రు మందు ప్రాణదానమిచ్చును. పిల్లలకు సంతవించు కోరింత దగ్గుకు నిరపాయకరమైన మందు 8 అమావాస్యలు పోవలయునని యేమారవద్దు 8 రోజులలో తప్పక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును.

జి. ఎస్. స్టియర్స్ & కో.,
మద్రాసు-1.
ఆంధ్రప్రదేశ్ కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్,
రాంగోపాల్ వీధి, విజయవాడ-1.

సర్వారాయ జౌళి కార్మికుల సంఘం నాయకుల నిరాహారదీక్ష విరమణ

కాకినాడ, ఫిబ్రవరి 25

స్థానిక సర్వారాయ జౌళి మిల్లు స్టాఫ్ కార్మిక యూనియన్ నాయకులు, నిన్న నాలుగు గంటలకు తమ నిరాహార దీక్షను విరమించారు. ఈ రోజునుండి ప్రారంభ, కావలసి వుండిన నమ్మెనుకూడా వాయిదా వేశారు.

ప్రాంతీయ లేబర్ కమీషనర్ మేనేజిమెంటుతో సామరస్య సంప్రతింపులు కొనసాగించవలసిందిగా యూనియన్‌కు లేఖ రాశారు.

అనంతరం కార్మికుల పూరేగింపు జరిగింది. బహిరంగసభలో శ్రీయుతులు సి. వి. శేషారావు భావనారాయణగారలు కార్మికుల కోర్కెలనివరిస్తూ ప్రసంగించారు.

వేమూరు గ్రామ పంచాయతీ తెండరు నోటీసు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా వేమూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 2-3-65 తేదీ మంగళవారం సాయంత్రం 2 గంటల వరకు సదరు పంచాయతీ ఆఫీసువద్ద ఈ దిగువ ఉదహరించిన పనికి టెండరు వేయబడిన టెండర్లు తీసికొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 2½ గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్ చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్రమ నెంబరు	పని వివరములు	ఎస్టిమేటు మొత్తం	టెండరుతో జతపరచవలసిన డిపాజిట్టు	దరిమిలా జతపరచవలసిన డిపాజిట్టు
1.	ఊరచెరువుయొక్క ఉత్తరపుకట్ట రిపేరీ చేయుట (మట్టిపని)	రు. 1320	రు 33-00	రు. 33-00
2.	ముస్లిముల స్మశానము లెవెల్‌చేయుట (మట్టిపని)	2700	67-50	67-50
3.	తటవర్తి రామయ్య ఇంటినుండి ఉమా మహేశ్వరరావు ఇంటివరకు మెటల్‌రోడ్డు	520	13-00	13-00
4.	యేళ్ళచెరువు కృష్ణమూర్తిగారివీధి రబ్బీష్ రోడ్డు	510	12-75	12-75
5.	కేశవాలయమువద్ద ప్రయాణీకుల వసతి హాలు	4120	103-00	103-00
6.	ఆంజనేయస్వామి గుడివీధి రబ్బీష్‌రోడ్డు	1090	27-25	27-25
7.	లక్ష్మీ గణపతి గుడివద్దఉన్న బాయికి ప్లాట్ ఫారమ్ కట్టుట, రిపేరీ చేయుట	580	14-50	14-50
8.	వరహాపురం హరిజనవాడలోని ఊరచెరువు యొక్క దక్షిణపువక్క కట్ట మెరకా వల్లముల నరిచేయుట (మట్టిపని)	350	8-75	8-75
9.	అంకదేవత గుడికి ఉత్తరపువైపు వీధి రిపేరీ (రబ్బీష్)	940	23-50	23-50
10.	అంకాలవారిబావి రిపేరీపనులు	960	24-00	24-00
11.	తెనాలి కొల్లూరు హైవేను రోడ్డులోని తూర్పు బజారు హరిజనవాడశేరకు మట్టిరోడ్డు	1470	36-75	36-75
12.	మాదవా ధనలక్ష్మి రైస్ మిల్లునుండి రైల్వే బావివరకు మట్టిరోడ్డు	2880	72-00	72-00
13.	యానాది సంఘములోని తూర్పునుండి పడమరకు 1 వ అడ్డరోడ్డు రబ్బీష్‌రోడ్డు	350	8-75	8-75
14	యానాది సంఘములోని తూర్పునుండి పడమరకు 2 వ అడ్డరోడ్డు రబ్బీష్‌రోడ్డు	350	8-75	8-75
15.	యానాది సంఘములోని ఉత్తర దక్షిణ ముఖగల వీధి రబ్బీష్‌రోడ్డు	550	13-75	13-75
16.	భూతుమల్లి, వరహాపురం రోడ్డునుండి స్కూలు భవనమువద్ద హరిజనవాడవరకు మట్టిరోడ్డు	1580	39-50	39-50
17.	తమ్మరిసాలెమండి 10 వ నియోజకవర్గం వరకు మట్టిరోడ్డు	1500	37-50	37-50
18.	భూతుమిల్లి, వరహాపురం రోడ్డునుండి 10 వ నియోజకవర్గం హరిజనవాడ తిలియువరకు మట్టిరోడ్డు	1360	34-00	34-00

(సం.) యస్. వి. రాఘవయ్య
ఇన్‌ఛార్జి సర్పంచ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
వేమూరు గ్రామపంచాయతీ కార్యాలయం 22-2-65

రైల్వేచార్జీల పెంపుకు రాజ్యసభలో నిరసన

మూడవతరగతి సౌకర్యాలు పెంచాలని పలువురు సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

రైల్వే ప్రయాణచార్జీల హెచ్చింపు ప్రతిపాదనను విరమించాలనీ, మూడవ తరగతి ప్రయాణికుల బండ్లలో రద్దీ తగ్గించాలనీ, అదనపు సౌకర్యాలు కల్పించాలనీ నేడు రాజ్యసభలో రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలో పలువురు సభ్యులు డిమాండు చేశారు

రైల్వే రవాణా సౌకర్యాల విస్తరణ విషయంలో తమ రాష్ట్రాన్ని చిన్న చూపు చూస్తున్నారని యు. పి. కాంగ్రెస్ సభ్యుడు ఒకాయన ఫిర్యాదుచేశారు.

శ్రీ డి. బి. దేశాయ్ (పెజంట్స్ అండ్ వర్కర్స్) రైల్వే మండలాల విభజన రాజకీయ దృష్ట్యా గాక, ఆర్థికంగా లాభసాటిగా వుండే పద్ధతిపైనే జరగాలన్నారు.

శ్రీ వాన్‌హాన్ (జనసంఘం) మంత్రి రైల్వే ఆదాయాన్ని తగ్గించిచూపి, ప్రజలపై అధికభారం మోపుతున్నారని ఎత్తిచూపారు.

గత పదేండ్లలో రైలు ప్రయాణ చార్జీలలో 30శాతం పెంపుదల జరిగిందని చెప్పారు

శ్రీ పి. యన్. సప్రూ (కాంగ్రెసు) రైల్వే ప్లాట్‌ఫారాలపై రద్దీని తగించేందుకు ప్లాట్ ఫారం టికెట్ల ధరలు పెంచేటందుకు యోచించాలని సూచన చేశారు. అయితే సదుపాయాలు, ప్రయాణచార్జీల పెంపులను ఆయన నిరసించారు. రైల్వేల నిర్వహణలో పనివారికి గూడా భాగం వుండాలని ఆయన సూచించారు.

శ్రీ బి యన్ భార్గవా (కాంగ్రెస్) కొద్ది దూరపు ప్రయాణాలపై చార్జీలను పెంచినందువల్ల రైల్వే ఆదాయం యేమీ పెరగదు ప్రయాణీకులు బస్సుల్లో ప్రయాణం చేయనారంభిస్తారు.

శ్రీ ఎ ఆర్. వాడియా (నామినేటెడ్) రైల్వే శాఖ నిర్వహిస్తున్న భోజన, ఉపాహారాలల్లో పరిస్థితి నానాటికీ తీసికట్టుగా వుంటున్నవని విమర్శించారు.

రామేశ్వరంలో వచ్చిన తుఫానువల్ల నష్టాలు లోక్ సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

రామేశ్వరంలో యిటీవలి తుఫానువల్ల జరిగిన నష్టాలను లోక్‌సభలో యీ రోజు హోంశాఖ ఉపమంత్రి యల్. యన్. మిశ్రా సి. పి. బారువా అడిగిన ప్రశ్నకుసమాధానంగా తెలియజేశారు.

ఆ తుఫానులో చనిపోయిన వారి సంఖ్య 500కు మించదనీ, 4 వేల పశువులు 20 వేల గొర్రెల నష్టం జరిగిందనీ ఆయన అన్నారు.

చైనా గగనసీమపై అమెరికా యుద్ధ విమానాలు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 24

అమెరికాకు చెందిన రెండు యుద్ధ విమానాలు నేడు చైనా సరిహద్దులను అతిక్రమించాయని నవచైనా విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడించింది. అమెరికాకు కమ్యూనిస్టు వ్యతిరేకతను నిరసించేయత్నంగా చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ 365వసారి తీవ్ర హెచ్చరికను చేసినట్లు చైనా వార్తానంస్థ ప్రకటించింది.

విదేశీయులకంటె భారత శాస్త్రజ్ఞుల పరిజ్ఞానం ముఖ్యం

లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ప్రభుత్వరంగ సంస్థల నిర్వాహణలో విదేశీయ శాస్త్రజ్ఞుల సహకారం కంటే భారత శాస్త్రజ్ఞుల సహకారం ఎక్కువగా వుండేలా చేయడానికి భారతీయ పరిజ్ఞానాన్ని భవిష్యత్తులో ఉపయోగించడానికి భారత ప్రభుత్వ విధాన తీర్మానంలో తెలియచేయబడిందని లోక్‌సభలో శ్రీ శాస్త్రి అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రశ్నకు సమాధానంచెబుతూ, ఇటీవల జరిగిన సాంకేతిక శాస్త్రీయ పరిశ్రమల పరిశోధన సంఘ సమావేశంలో ప్రభుత్వరంగ సంస్థల నిర్వాహకులు, కేంద్ర మంత్రిత్వశాఖలు భారతీయులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని దృష్టిలో నుంచుకొని నిర్మాణ పనులకు భారతీయులను నియమించేలా చూడాలని తీర్మానించారని అన్నారు. భారతీయులకు కావలసినపుడు విదేశీయుల సహకారం తీసుకో వచ్చునని గూడా ఆ సమావేశంలో అంగీకరించారని గూడా ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీమతి సావిత్రి నిగమ్ మరికొందరి ప్రశ్నలకు సమాధానం చెబుతూ, విద్యామంత్రి ఎం. సి. చాగ్లా భారతలైబ్రెరీ విదేశాలలో వర్తకసంస్థతో సి.యస్.ఐ.ఆర్. ప్రాతినిధ్యం వహించిందని, భారత విజ్ఞాన శాస్త్రజ్ఞులకు విదేశీ శాస్త్రజ్ఞుల సహకారం లేకుండా ప్రభుత్వం యికముందు చూస్తుందని అన్నారు.

రు. 600 లపై ఉద్యోగులకు డి. ఏ. అసమస్య లేదని ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

నెలకు 6 వందలు, 12 వందల మధ్యజీతం పుచ్చుకొనే ఉద్యోగులకు కరువుభత్యం యివ్వాలా లేదా అనేసమస్యే ఉత్పన్నంకాదు. ఎందుకంటే దాస్ కమిషన్ ఆ సమస్యనే ఎత్తుకోలేదు అని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

లోక్ సభలో హిందీ సమస్యపై నందా సమాధానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

భాషాసమస్యపై నెహ్రూ వాగ్దానాలను అమలుపరచే విధానంలో ఇంగ్లీషును సహభాషగా వుండటానికి దట్టబద్ధమైన నిర్ణయాలు చేస్తారనీ దక్షిణాదిపార్టీ మీంటు సభ్యుడు భాషా సమస్యపై యిటువంటి భయాలు, అనుమానాలు వుంటే వాటిని సంతృప్తికరంగా తేల్చవలసి వుంటుందని హోంమంత్రి నందా రాజ్యసభలో అన్నారు.

ఆదార్యరంగా వెంకటసుబ్బయ్యగారలు అడిగిన ప్రశ్నలకుసమాధానం చెబుతూ దట్టబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

ప్రాంతీయ భాషలలో రాష్ట్రప్రభుత్వాల వ్యవహారాలు జనసంఘ దృక్పథం

మద్రాసు, ఫిబ్రవరి 24

రాష్ట్రాలలో ప్రాంతీయభాషలలో వ్యవహారాలు సాగాలని ప్రజలు ఆందోళన చేయాలిగాని, ఇంగ్లీషును వుండాలని డిమాండుచేయటం సమంజసం గాదని భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ ఒక పత్రికాప్రకటనచేస్తూ అన్నారు.

ప్రధాన కార్యదర్శి ప్రకటనను స్థానిక జనసంఘం కార్యాలయంవారు గతరాత్రి విడుదల చేశారు.

భాషా సమస్యకు జనసంఘం ఈ క్రింది విధంగా ప్రస్తుతం పరిష్కారాన్ని సూచిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొనబడింది.

1. దేశంలోని 14భాషలు భావంతనమావ ప్రతిపత్తికల్పించాలి. 2. రాష్ట్రాలలో వెనువెంటనే అయాప్రాంతీయభాషలలో వ్యవహారాలు సాగించాలి 3. కేంద్రంలో హిందీరాని వారికొరకు కలించేందుకు ఇంగ్లీషునుకూడా ఉపయోగించవచ్చు. ఈ అంశం అధికార భాషా చట్టంలో పేర్కొనబడింది కనుక ఆ చట్టాన్ని సవరించనవసరం లేదు. 4. పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలను దేశంలోని 14భాషలలోనూ జరపాలి

మద్రాసు హిందీ వ్యతిరేక ఉద్యమానికి సంబంధించినంతవరకు ఆ ఉద్యమాన్ని రెచ్చగొట్టటానికి నిజమైన కారకులెవరో న్యాయ విచారణ జరపాలని, పోలీసులు దౌర్జన్య దర్యలకు దిగారని చెప్పబడుతున్న ఆరోపణలపైకూడా న్యాయ విచారణ జరపాలని శ్రీ ఉపాధ్యాయ తన ప్రకటనలో కోరారు.





విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాత్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ నిజాంపేట 4 - ప్రధాన సంపాదకులు: ఏటుకూరి బలరామమూర్తి.